అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 188 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 17 శనివారం ఆగస్టు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-

# మహానగరాన్ని ముంచెత్తిన వాన

రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు
చొప్పదండి అత్యధికంగా 13.9 సెం.మీ వర్షపాతం
హైదరాబాద్‌కు హై అలర్ట్..
పలు చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్
అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటికి రావద్దు..! : జీహెచ్ఎంసీ అధికారులు

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా ఆల్వాల్‌లో కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక కరీంనగర్, కామారెడ్డి, సిద్దిపేట, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మెదక్‌లో గంటన్నర ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్నది. దీంతో వర్షపు నీటిలో బైక్‌లు కొట్టుకుపోయాయి.

2



## ఫోర్త్ సిటీలోనూ ....
# ఫాక్స్‌కాన్ పెట్టుబడులు

ముఖ్యమంత్రి విజన్ అద్భుతమన్న యాంగ్ లియూ
ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఫాక్స్‌కాన్ చైర్మన్

**ఢిల్లీ ఆగస్టు 16:** ఢిల్లీలోని అధికారిక నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అంతర్జాతీయ దిగ్గజ పారిశ్రామిక సంస్థ ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలో కొత్త పెట్టుబడుల విస్తరణ అంశంపై ఫాక్స్‌కాన్ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. ఈ సమావేశంలో సీఎం వెంట పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నతాధికారులు ఉన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా పెట్టుబడులకు అనుకూలమైన కొత్త విధానాలను ప్రజాప్రభుత్వం అమలు చేస్తోందని, అంతర్జాతీయ అవసరాలకు తగ్గట్టు హైదరాబాద్ శివారులో ఫోర్త్ సిటీ (ఫ్యూచర్ సిటీ)ని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్‌కాన్ ( చైర్మన్ యాంగ్ లియూకి వివరించారు. ఫోర్త్ సిటీలో ఫాక్స్‌కాన్ సంస్థ కూడా పెట్టుబడులు పెట్టాల్సిందిగా సీఎం ఆహ్వానించారు. ఫోర్త్ సిటీలో ఫాక్స్‌కాన్ వారు పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన సహకారాన్నిఅందిస్తామని యాంగ్ లియూ గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

ఫ్యూచర్ సిటీగా ఫోర్త్ సిటీ రూపకల్పనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దార్శనికత, పారిశ్రామిక అనుకూల విధానాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూ



అన్నారు. ఫోర్త్ సిటీతో పాటు పారిశ్రామిక అనుకూల విధానాల్లో సీఎం రేవంత్ రెడ్డి గారి విజన్ అద్భుతంగా ఉందని యాంగ్ లియూ కొనియాడారు. సాధ్యమైనంత తొందర్లోనే హైదరాబాద్ ను సందర్శిస్తానని ఫాక్స్‌కాన్ చైర్మన్ ముఖ్యమంత్రి తో చెప్పారు. అంతకంటే ముందుగా ఫాక్స్‌కాన్ క్యాంపస్ ఆపరేషన్స్ చీఫ్ క్యాథీ యాంగ్

మిగతా 2లో

## కెటిఆర్ వ్యాఖ్యలపై
# భగ్గుమన్న మహిళా లోకం

బిఆర్ఎస్ నేత దిష్టిబొమ్మ దగ్ధం



లోపల పేజీల్లో

ఉచిత బస్ ప్రయాణంలో మహిళలను కించపరుస్తూ మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేగిన సంగతి తెలిసిందే. కెటిఆర్ వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు తీవ్ర నిరసన తెలిపారు

### మీడియా ముఖంగా క్షమాపణ చెప్పి
## ముక్కు నేలకు రాయాలి

బహిరంగంగా క్షమాపణ చెప్పి తీరాల్సిందే
మంత్రి కొండా సురేఖ

2



## ఎంఎల్‌సీలుగా ప్రమాణ స్వీకారం



2

### నాగార్జునసాగర్‌కు
## పోటెత్తుతున్న వరద



2

ఎగువ నుంచి భారీగా వస్తున్న వరదనీటితో నాగార్జునసాగర్ డ్యామ్ నిండింది. అంతేకాదు జలాశయంలోని నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకుంది. దీంతో ఎగువ నుంచి వస్తున్న నీటిని అదే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు.

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష షెడ్యూల్‌లో స్వల్ప మార్పు..

అరగంట ముందే ఎగ్జామ్స్!

రాష్ట్రంలోని గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటుచేసుకుంది. అక్టోబర్ 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్ణయించాలని ఇప్పటికే టీజీపీఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది.

2




## 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం

కేసీఆర్ స్ఫూర్తితో సామూహిక ఆమరణ దీక్షలు
కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలి
ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కులగణన చేపట్టాలి
రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య

మాజీ సీఎం కేసీఆర్ స్ఫూర్తితో కులగణన, 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఆమరణ దీక్ష చేపడుతామని బీసీ సంఘాల నాయకులు స్పష్టం చేశారు.

2



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ఫోర్త్ సిటీలోనూ ఫాక్స్‌కాన్ పెట్టుబడులు

ఫాక్స్‌కాన్ భారత దేశ ప్రతినిధి వీలీ నేతృత్వంలోని బృందం హైదరాబాద్ వస్తుందని యాంగ్ లియూ తెలిపారు.సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇటీవల ముఖ్యమంత్రి బృందం విజయవంతంగా చేపట్టిన అమెరికా, దక్షిణ కొరియా పర్యటన, రాబట్టిన పెట్టుబడులు, తెలంగాణపై అంతర్జాతీయంగా నెలకొన్న ఆసక్తుల వివరాలను కూడా మంత్రి శ్రీధర్ బాబు యాంగ్ లియూకి తెలియజేశారు.

## నాగార్జునసాగర్ కు పోటెత్తుతున్న వరద

నల్గొండఆగస్టు 16 ఎగువ నుంచి భారీగా వస్తున్న వరదనీటితో నాగార్జునసాగర్ డ్యామ్ నిండింది. అంతేకాదు జలాశయంలోని నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకుంది. దీంతో ఎగువ నుంచి వస్తున్న నీటిని అదే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. డ్యామ్ 4 క్రస్ట్ గేట్ల ద్వారా అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం డ్యామ్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో రెండూ 79,528 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 590 అడుగుల వద్ద కొనసాగుతోంది. పూర్తి స్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.50 టిఎంసిలు కాగా ప్రస్తుత నిల్వ 312 టిఎంసిలుగా ఉంది.

## ఎంఎల్ సీలుగా ప్రమాణ స్వీకారం చేసిన కోదండరామ్, అలీఖాన్

హైదరాబాద్: ఎంఎల్ సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ ప్రమాణ స్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. గవర్నర్ కోటాలో కోదండరాం, అమీర్ అలీఖాన్ లను ఎంఎల్ సీలుగా ప్రభుత్వం నియమించింది. ఈ కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, ఎంఎల్ సి మహేష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష షెడ్యూల్‌లో స్వల్ప మార్పు..

హైదరాబాద్: రాష్ట్రంలోని గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటుచేసుకుంది. అక్టోబర్ 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్ణయించాలని ఇప్పటికే టీజీపీఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది. కాగా, తాజాగా పరీక్ష సమయంలో మార్పులు చేసింది. గతంలో నిర్ణయించిన సమయం కన్నా అరగంట ముందుగానే పరీక్ష నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. అక్టోబర్ 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించాల్సి ఉంది. అయితే ఆ సమయాన్ని మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు మార్పు చేసింది.

## రుణమాఫీలో సీఎం విఫలం:

హైదరాబాద్, ఆగస్టు 16 : రెండు లక్షల రుణమాఫీ చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని, ముఖ్యమంత్రి పదవికి ఆయన రాజీనామా చేయాలని బీఆర్‌ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు.



బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో గన్‌పార్క్ వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు, 13 హామీలు, రెండు లక్షల రుణ మాఫీ చేస్తేనే తన పదవికి రాజీనామా చేస్తానని హరీశ్‌రావు ప్రకటించారని, ఆరు గ్యారెంటీలు ఉసేలేదని, ఇంకా 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదని చెప్పారు. బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరానని గుర్తుచేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పల్లె రవి, అంజనేయగౌడ్, వాసుదేవరెడ్డి, భిక్షపతి, మన్నె గోవర్ధన్‌రెడ్డి, గోసుల శ్రీనివాస్ యాదవ్, బీఆర్‌ఎస్వీ ఉపాధ్యక్షుడు తుంగ బాలు, చటారి దశరథ్ పాల్గొన్నారు.

## మహానగరాన్ని ముంచెత్తిన వాన

హైదరాబాద్ మహానగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, లింగంపల్లి, చందానగర్, మియాపూర్, అల్విన్ కాలనీ, చందానగర్, పటాన్ చెరు, అమీన్‌పూర్, ఇస్నాపూర్, బీరంగూడ, బీహెచ్‌ఈఎల్, హైటెక్ సిటీ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ తదితర ప్రాంతాల్లో గురువారం వర్షాలు దంచికొట్టాయి.

హైదరాబాద్‌కు హై అలర్ట్.. అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటికి రావద్దు..!

హైదరాబాద్ మహానగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, లింగంపల్లి, చందానగర్, మియాపూర్, అల్విన్ కాలనీ, చందానగర్, పటాన్ చెరు, అమీన్‌పూర్, ఇస్నాపూర్, బీరంగూడ, బీహెచ్‌ఈఎల్, హైటెక్ సిటీ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ తదితర ప్రాంతాల్లో గురువారం వర్షాలు దంచికొట్టాయి. శుక్రవారం కూడా నగరంలోని చాలా ప్రాంతాల్లో సాయంత్రం నుంచి కుండపోత వర్షం పడింది. కూకట్‌పల్లి, మూసాపేట్, కేపీహెచ్‌బీ కాలనీ, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్‌లో భారీ వర్షం కురుస్తోందని.. పటాన్‌చెరు, రామచంద్రాపురం, అమీన్‌పూర్, అమీర్‌పేట, వెంగళరావు నగర్, యూసఫ్‌గూడ, ఐడీఏ బొల్లారం, గుమ్మడిదలలో అతి భారీ వర్షాలు పడుతున్నాయని జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. రానున్న రెండు మూడు రోజులపాటు నగరవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ పేర్కొంది. దాంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని అధికారులు సూచిస్తున్నారు. ఏదైనా అనుకోని విపత్తు సంభవిస్తే వెంటనే 040-21111111, 9000113667 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. కాగా నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు..

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం కురుస్తున్నది. ముఖ్యంగా ఆల్వాల్‌లో కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక కరీంనగర్, కామారెడ్డి, సిద్దిపేట, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మెదక్‌లో గంటన్నర ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్నది. దీంతో వర్షపు నీటిలో బైక్‌లు కొట్టుకుపోయాయి.

కామారెడ్డి జిల్లా కేంద్రంలోనూ భారీ వర్షం పడింది. దేవునిపల్లి వెళ్లే రోడ్డు పూర్తిగా జలమయమైంది. భారీ వర్షాల కారణంగా కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా చొప్పదండిలో అత్యధికంగా 13.9 సెం.మీ.వర్షపాతం నమోదైంది. మెదక్‌లో 12.6 సెం.మీ., కామారెడ్డిలో 10.50 సెం.మీ., సిద్దిపేటలో 9, జగిత్యాల జిల్లా పూడూరులో 8.9 సెం.మీ., సంగారెడ్డిలో 6 సెం.మీ. వర్షపాతం నమోదైంది.కాగా, బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. శనివారం నాడు వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## కెటిఆర్ వ్యాఖ్యలపై భగ్గుమన్న మహిళా లోకం

ఉచిత బస్ ప్రయాణంలో మహిళలను కించపరుస్తూ మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేగిన సంగతి తెలిసిందే. కెటిఆర్ వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పలు చోట్ల కెటిఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించడం పట్ల మహిళలను కించపరుస్తూ బస్‌లలో బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్స్ లు చేయండి అంటూ అత్యంత ఆవహేళనగా మాట్లాడుతూ మహిళల పట్ల అవమానకరంగా మాట్లాడి వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ వైఖరిని నిరసిస్తూ వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్‌లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గారి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

# మీడియా ముఖంగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలి

హైదరాబాద్: కెటిఆర్ ట్విట్టర్, ప్రెస్ మీట్‌లో మహిళలకు క్షమాపణ చెప్పినంత మాత్రాన ప్రాయశ్చిత్తం కాదని తెలంగాణ మహిళా సమాజం ముందుకు వచ్చి బహిరంగంగా క్షమాపణ చెప్పి తీరాల్సిందేనని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ డిమాండ్ చేశారు. మీడియా ముఖంగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని మండిపడ్డారు. బ్రేక్ డ్యాన్సులకు అలవాటుపడిన వారే ఈ రకమైన వ్యాఖ్యలు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్త నుంచి ముఖ్యమంత్రిగా స్వయంకృషితో ఎదిగిన గొప్ప నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని ఉద్దేశించి నిన్న పార్టీ మీటింగ్‌లో తెలంగాణ మహిళలను బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు చేసుకొమ్మని కెటిఆర్ చేసిన వ్యాఖ్యల పై మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నిరంకుశ విధానాలతో విసిగి వేసారిన ప్రజలు అధికారాన్ని దూరం చేసిన బిఆర్ఎస్ నాయకులకు అహంకారం తగ్గలేదని అన్నారు.మహిళల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తెచ్చిన ఉచిత ప్రయాణ పథకం పట్ల బిఆర్ఎస్ నాయకులు చిన్నచూపు చూస్తున్నారని మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకాన్ని మహిళలు వైద్యారోగ్య సదుపాయలు, ఇతర అవసరాల కోసం వాడుకుంటూ ఎంతో నిబ్బరంగా ఉంటున్నారని అన్నారు. క్లబ్బుల్లో, పబ్బుల్లో బ్రేక్ డ్యాన్సులు చేసిన చరిత్ర నీకుండవచ్చు గానీ, మహిళా సమాజాన్ని నోటికొచ్చినట్లు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మంత్రి సురేఖ హెచ్చరించారు. రైతులపై బిఆర్ఎస్ ఒలకబోస్తున్న ప్రేమ దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మంత్రి సురేఖ విమర్శించారు. పదేళ్ళ పాలనలో మీరు రైతాంగానికి చేసింది ఏమీ లేదని మంత్రి అన్నారు. రుణమాఫీ, పంట నష్ట పరిహారాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసి బిఆర్ఎస్ పార్టీ రైతులను మోసం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ అమలు చేసి చూపించిందని మంత్రి స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడిని అసెంబ్లీలో మహిళలను అవమానించారని బిఆర్ఎస్ చేసిన కుట్ర వికటించిందని మంత్రి సురేఖ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అహరహం శ్రమించి, బిఆర్ఎస్ కుట్రలను ఛేదించి కార్యకర్త నుంచి ముఖ్యమంత్రిగా ఎదిగాడని అన్నారు. అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లోకి రాలేదని అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల నేతృత్వంలో రాష్ట్రమంతా తిరిగి కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు తీసుకొచ్చి ఒంటిచేత్తో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని మంత్రి స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిగారిని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి ఏమాత్రం లేదని చెప్పారు.

# 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం : ఆర్ కృష్ణయ్య

ఖైరతాబాద్ : మాజీ సీఎం కేసీఆర్ స్ఫూర్తితో కులగణన, 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఆమరణ దీక్ష చేపడుతామని బీసీ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బీసీ కుల, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ మాట్లాడారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేల సీట్ల కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, కనీసం బీసీలకు సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ అయ్యే అర్హత కూడా లేదా అని ప్రశ్నించారు. కులగణన చేయకుండా ప్రభుత్వం సాకులు చెబితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. బీసీల విశ్వసనీయత కోల్పోకముందే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే కులగణన చేసి, 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు.అధికార పార్టీలో ఉన్న బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర పార్టీల ప్రజాప్రతినిధులు సమగ్ర కులగణనపై ఆయా పార్టీలపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మాటను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు మాట్లాడుతూ ప్రాణాలు పోయినా సరే సామూహిక ఆమరణ దీక్ష చేసి సమగ్రకులగణన, 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రఅధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, సోషల్‌జస్టిస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పిడికిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# దేవరకొండ నగర బంద్ ప్రశాంతం...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**హిందూ సంఘాల ఐక్యవేధిక అధ్యక్షుడు పగిళ్ళ సాగర్ ఆద్వర్యంలో బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగ దేవరకొండ బంద్ మరియు అయ్యప్ప స్వామి దేవాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ సహ ప్రాంత బజరంగ్ దళ్ ప్రముక్ కన్నెబోయిన వెంకట్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో ముస్లిం దేశాలు ప్రత్యేకంగా హిందువులను టార్గేట్ చేస్తూ బాంగ్లాదేశ్ లో ఉన్నటువంటి హిందువులపై దాడులు చేస్తు మహిలలపై హత్యచారాలు సజీవ దహనాలు చేస్తూ అక్కడ ఉన్న హిందువుల ఆస్తులు ద్వంస్వం చేస్తూ పేద ప్రజలకు ఆకలి తీరుస్తున్నటువంటి ఇస్కాన్ దేవాలయాలను మరియు ఇతర దేవాలయను కూల్చివేస్తూ చిత్రహింసలకు గురిచేస్తున్నారు. దినిపై ఐక్యరాజ్య సమితి వెంటనే స్పందించి అక్కడ అరాచకాలకు పాల్పడుతున్న ముష్కరులపై చర్యలు తిసుకోవాలి అక్కడ హిందువులకు రక్షణ కల్పించాలి అని అన్నారు. రోజు న్యూస్ చానల్ లలో మాట్లాడే కుహాన మేదావులు హిందువులపై దాడులు జరుగుతుంటే ఎందంకు స్పందించడంలేరు అని మండిపడ్డారు అందుకే హిందువులందరు సంఘటితం కావాలని పలుపునిచ్చారు. భారతదేశ ప్రభుత్వం ఇతర దేశాలనుంచి భారతదేశానికి వచ్చిన



రోహింగ్యులకు ఆస్రయం ఇచ్చిన దేశం హిందూదేశం ఈ రోజు హిందువులకు రక్షణ కల్పిస్తే తప్పేంటి అనిఅన్నారు. భారతప్రభుత్వం తక్షనమే స్పందించి వారికిరక్షణ కల్పించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి అధ్యక్షులు గుంటోజు రామకృష్ణ, తాటిశెట్టి సుదర్శన, దాశపత్రి రాము, కర్నాటి సురేష్, అంకూరి నర్సింహా, చెనమోని రాములు, నీలా బుచ్చయ్య, వనం శ్రీను,కుంచకూరి అశోక్, ముషని సత్యం, గడ్డం శివ,దుర్యోదన్ పాటిల్, రమణ, కనుగుల మధు, రాసమళ్ళ నాగయ్య, రాజు,రామకృష్ణ,బాలు, ప్రవీణ్ హరికృష్ణ, సైదులు, జయకృష్ణ, మధు వివిధ సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు. పాల్గొన్నారు.

## కమళాలు- తామర పువ్వులతో ప్రత్యేక అలంకరణలో ఏడుపాయల వనదుర్గా భవాని మాత

### ఆధ్యాత్మిక శోభ- భక్తి పారవశ్యంతో ఏడుపాయల ఏడుపాయల్లో పోటెత్తిన భక్తజనం

**అక్షరవిజేత,పాపన్నపేట**తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రసిద్ధిచెంది దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారు శ్రావమాసం రెండవ శు క్రవారం వరలక్ష్మీవ్రతం సందర్భంగా కమళాలు- తామరపువ్వులతో ప్రత్యేక అలంకరణలో భక్తజనావలికి దర్శనమిచ్చారు. క్షేత్రంలో భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఏడుపాయల భక్తులతో కిటకిటలాడింది. విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు, కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం ఉదయం మంగలవాయిద్యం,గర్భాలయంలో కొలువుదీరిన వనదుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించి కమళాలతో అర్చించారు. దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు పార్థీవ శర్మ నేతృత్వంలో అర్చక బృందం ప్రత్యేకంగా కమళాలు- తామరపువ్వులతో వనదుర్గాదేవీ అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థీవశర్మ, మురళీధర్, రాముశర్మ,పవన్ శర్మ,రాజశేఖర్,రామారావు,రాజేశ్వర్ తదితర అర్చకులు శ్రావణమాస వరలక్ష్మీవ్రతం సందర్భంగా ప్రత్యేక విశేషాలంకార పూజలు నిర్వహించారు. అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో దీపాల మధ్య బంగారు వనదుర్గాదేవి అమ్మవారు కమళాలు- తామరపువ్వుల అలంకరణలో



దగదగలాడుతూ భక్త జనావళి కి దర్శనమిచ్చారు. డప్పుచప్పులు...బోనాల ఊరేగింపులు...శివసత్తుల శిగాలు, పోతారాజుల నృత్యాలు తో ఏడుపాయల ప్రాంతమంతా హోరెత్తింది. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ని దర్శించుకొని బోనాలు, ఒడిబియ్యం, కొబ్బరికాయలు, గాజులు, రవికలు, చీరలు, నిమ్మకాయలు,స్వీట్లు, ఫలాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కొందరు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కొంతమంది భక్తులు సంతాన ప్రాప్తి కలగాలని మహిళలు అమ్మవారి సన్నిదిలోని సంతాన గుండంలో భక్తిప్రవత్తులతో పుణ్యస్నానాలు ను ఆచరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

## మహిళలకు కేటీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### ఎమ్మెల్యే రోహిత్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**అక్షరవిజేత, పాపన్నపేట** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ తక్షణమే బేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు డిమాండ్ చేశారు. మహిళల పట్ల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం, ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రమైన పాపన్నపేటలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ కేటీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం పై మహిళలను అవహేళన చేస్తూ కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని, తక్షణమే మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలు ఆర్థికంగా అన్ని రంగాలలో బలోపేతమై, ఎదగాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని రోహిత్ రావు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, పి ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, లింగన్నగారి మల్లప్ప, ఆకుల శ్రీనివాస్, శెట్టి శ్రీకాంత్ అప్ప, నిటలాక్షప్ప, ఎండి గౌస్, డి కిషన్ రెడ్డి, ఎల్ నరేందర్, జంగం సతీష్, మూశెట్టి కిష్టయ్య, గులాం దస్తగిరి, దోసని సంగమేశ్వర్, ప్రవీణ్, మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ (ఎలక్ట్రానిక్ మీడియా) నూతన కమిటీ ఎన్నిక

**దేవరకొండ**

. దేవరకొండ డివిజన్ ప్రెస్ క్లబ్ (ఎలక్ట్రానిక్ మీడియా)నూతన కమిటీ అధ్యక్షులుగా.నర్రా భానుచందర్, ప్రధాన కార్యదర్శిగా నల్లగాస్ నవీన్ కుమార్ యాదవ్, కోశాధికారిగా సముద్రాల వేణు. ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ శాలువా కప్పి సన్మానించారు. ్ఎలక్ట్రానిక్ మీడియా సభ్యుల సమస్యలు పరిష్కరిస్తానని,అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇళ్లపట్టాలు అందజేసి ఇల్లు నిర్మించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రెస్ క్లబ్ (ఎలక్ట్రానిక్ మీడియా) ఎన్నికైన సభ్యులను జర్నలిస్టు మిత్రులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి



**అక్షర విజేత నల్లబెల్లి**నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం ఆర్ ఎఫ్పంపిణి చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు చెక్కుల లబ్దిదారులు పాల్గొన్నారు,

## గంజాయి తాగుతూ పట్టుబడ్డ ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో కొమరవెల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ కి కొమరవెల్లి శివారులో గంజాయి తాగుతున్నారనీ వచ్చిన సమాచారం ప్రకారం ఎస్సై ఫోటోగ్రాఫర్లను తీసుకొని ప్రాంతానికి వెళ్లిన సమయంలో ముగ్గురినీ అదుపులోకి తీసుకోవడం జరిగింది. అందులో కంకణాల భరత్ కుమార్, చిట్టి నాగరాజు, లింగంపల్లి దుర్గయ్య లను పట్టుకోవడం జరిగింది. ఈ ముగ్గురు వ్యక్తులు గంజాయి తాగడంతో పాటు ఇతరులకు అమ్మాలని డబ్బులు సంపాదించుకోవాలనీ చిట్టి నాగరాజు హైదరాబాదు లోని ఫతేనగర్ ఏరియా నుండి గంజాయిని కొనుక్కొచ్చి కంకణాల భరత్ దగ్గరికి తీసుకురావడం జరిగిందని సమాచారం. చిట్టి నాగరాజు నుండి 40 గ్రాముల ఎండు గంజాయి, రెండు మొబైల్ లను సాధీనం చేసుకున్నాను. ఈ సందర్భంగా చేర్యాల్ సీఐ మాట్లాడుతూ కొమరవెల్లి దేవస్థానానికి వివిధ పట్టణాల నుంచి భక్తులు వచ్చే క్రమంలో కొమరవెల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇలాంటి చర్యలను రాకుండా ఎవరికి లొంగకుండా జాగ్రత్త పడాలని సూచనలు చేశారు.

## ఎల్లమ్మ దేవాలయానికి ఇత్తడి మకర తోరణం కానుక సమర్పించిన భక్తులు



**అక్షర విజేత, కొమురవెల్లి:** కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఉపదేవాలమైన ఎల్లమ్మ దేవాలయం వద్ద కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామానికి చెందిన అక్కనపల్లి సుధీర్ రెడ్డి ఉషలత దంపతులు శు క్రవారం రోజున ఇత్తడి మకర తోరణం కానుకగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షకులు శ్రీరాములు మరియు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## మృతదేహానికి నివాళ్ళు అర్పించినా మండల అద్యక్షులు బాబు

**అక్షర విజేత దుగ్గొండి**దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు గోర్కటి సురేందర్ మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగె నర్సింగరావు



నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ ఇంగె రామారావు మండల నాయకులు బోటికె సంజీవ నర్సంపేట బ్లాక్ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాగం శివాజీ మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు నరిగె ప్రవీణ్ మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ రవి వర్మ మండల నాయకులు అమ్మ రోహిత్,బండారి ప్రకాష్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే లు



నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని చాంద్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన పత్రి అంబయ్య గారి కూతురి వివాహం శంకరంపేట (ఏ) పట్టణంలోని బాయికాడి పద్మయ్య ఫంక్షన్ హాల్లో జరగగా ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన లిగౌరవ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మరియు అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ వారితోపాటు వారి కూతురు శ్రేయ రెడ్డి, విఠల్ తదితరులు ఉన్నారు.

## జక్కంపూడి దంపతులకు ఎంపీ రఘురాం రెడ్డి,ఎమ్మెల్యే రాగమయి నివాళి.

**అక్షర విజేత తల్లాడ:**తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలత దంపతులు ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి శుక్రవారం హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నీటిపారుదల అభివృద్ధి కమిటీ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దగ్గుల రఘుపతి రెడ్డి, దీవెన కృష్ణయ్య, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, షేక్ యాకుబ్ పాషా తదితరులు ఉన్నారు.



## షేట్కార్ సోదరుల జన్మదిన వేడుక సందర్భంగా
# రక్త దాన శిబిరం నిర్వహించిన కర్ర రవి

**అక్షర విజేత, నారాయణఖేడ్:**నారాయణాఖేడ్ మున్సిపల్ లో ప్రభుత్వం ఆసుపత్రి లో రక్త దాన శిబిరం ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్ గారి జన్మదిన సందర్భంగా ఈ నెల 08-08-24 నాడు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్ జన్మదిన సందర్భంగా అందుబాటులో లెన్నదున ఈరోజు జన్మదిన సందర్భంగా కర్ర రవి గారి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించడం జరిగిందినగేష్ షేట్కార్ పాల్గొని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం లో నారాయణాఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, నారాయణాఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ,కౌన్సిలర్ వివేకానంద మహేందర్,మల్లికార్జున్ పటేల్,సూత్తన్ షెట్, బియాస్ వీర్ శెట్టి, మాజీ ఇంచార్జి సర్పంచ్ గంగయ్య స్వామి, మాజీ ఎంపీటీసీ



మారుతీ నాయక్, %జుుఖఎం% డైరెక్టర్ బస్వరాజ్,పండు, మేఘరం, సునీల్,గుతి రమేష్, భూపాల్, నారాయణాఖేడ్ నియోజికవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందు పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా దేవాలయంలో వరలక్ష్మీ వ్రతం

### అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు

**అక్షర విజేత,పెబ్బేరు:**ప్రతి ఆడపడుచు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే విశేషమైన పర్వదినం,మహిళలకు సర్వసుఖములు,సౌభాగ్యమును ప్రసాదింపచేసే విశేషమైన వ్రతం వరలక్ష్మి వ్రతం.శ్రావణ శుద్ధ ద్వాదశి శ్రావణ రెండవ శుక్రవారం పురస్కరించుకొని పెబ్బేరు పట్టణం లో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో, సాయి సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం పది గంటలకు గణపతి,గౌరీ పూజ సహితంగా సామూహిక వరలక్ష్మి వ్రతం,అమ్మవారికి కుంకుమార్చన,అనంతరం అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాన్ని ఆలయ సభ్యులు నిర్వహించారు.మధ్యాహ్నం ఒంటి గంట నుండి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్నీ సాయి సేవ సమితి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి బృహత్తర కార్యక్రమంలో అమ్మవారి భక్తులు,పెబ్బేరు పట్టణ మహిళ సోదరీమణులు,హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.



# మహిళాలోకానికి కేటీఆర్ క్షమాపణ చెప్పాలి.

### పెబ్బేరులో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

### పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కిసుశీల శ్రీనివాస్ గౌడ్

**అక్షర విజేత,పెబ్బేరు:**భారతరాష్ట్రసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు మహిళల ప్రయాణం పట్ల చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం సుభాష్ చౌరస్తాలో కాంగ్రెస్ సీనియర్ మహిళా నేత,మాజీ సర్పంచ్ అక్కిసుశీల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఉచితబస్ ప్రయాణం పట్ల మహిళలను కించపరుస్తూ బస్ లలో బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్స్ లు చేయండి అంటూ అత్యంత అవహేళనగా,అవమానకరంగా మాట్లాడి మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ మహిళ లోకానికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ వారి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్,వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,గంధంరాజశేఖర్,కౌన్సిలర్ అక్కమ్మ, భారతి గౌడ్,బొజ్జలమ్మ,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,సీనియర్ నాయకులు బుర్రమోని రాములు యాదవ్,భాను ప్రకాష్ రెడ్డి,సత్యనారాయణ, షకీల్,దయాకర్ రెడ్డి,శివ సాయి,దాబా సత్యనారాయణ రెడ్డి,నరసింహనాయుడు,మాలపల్లి రాము,శివ,నరసింహనాయుడు,నరసింహ గౌడ్,సాయి గౌడ్



తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడే కార్యక్రమమును సందర్శించిన
## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయచంద్ర మోహాన్

**అక్షర విజేత,పెబ్బేరు:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డ్ లో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమమును జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ శుక్రవారం రోజు తనిఖీ చేశారు.వారు మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమం గురించి పట్టణ ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి శుక్రవారం రోజు ఇంటి ముందర,ఇంటి పైకప్పున ఉన్న ప్లాస్టిక్ కంటైనర్స్, పగిలిపోయిన కుండలు,పూలకుండిలు,ఎయిర్ కూలర్లు,సిమెంట్ ట్యాంకులలో,పాత టైర్లలో నీళ్లు నిలవకుండా చూసుకోవాలని వైద్య సిబ్బంది పట్టణ ప్రజలకు సూచించాలని తెలిపారు.ఆసుపత్రి లోని పలు రికార్డులను పరిశీలించారు.అనంతరం కంచిరావుపల్లి గ్రామములో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను తనిఖీ చేసినారు.



ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ సాయినాథ్,మున్సిపల్ కమిషనర్ అదిశేషు, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్,యోగేష్,ఎఎన్ఎం లావణ్య, వెంకటనర్సమ్మ ,ఆశ కార్యకర్తలు,మున్సిపల్ సిబ్బంది,బ్రీడింగ్ చెక్కర్స్,అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# రైతు రుణమాఫీ ఘనత కాంగ్రెస్ దే

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది**

**పాపన్నపేటలో మార్కెట్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్**

**కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు**



**అక్షరవిజేత, పాపన్నపేట** మాటతప్పం... మడమ తిప్పం... శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిఉందని, దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయలేదని ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో మార్కెట్ కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రారంభించారు. 45 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి, ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి కాంగ్రెస్ నెత్తిన భారం మోపిందని, అయినా కష్టాలు, ఇబ్బందులన్నింటినీ అధిగమించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన అందిస్తూ, ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్నామని తెలిపారు. సంక్షేమం- అభివృద్దే ధ్యేయంగా పనిచేసి, సమస్యలన్నింటినీ పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు.
ఈ కార్యక్రమంలో పాపన్నపేట తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, పి ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, లింగన్నగారి మల్లప్ప, ఆకుల శ్రీనివాస్, శెట్టి శ్రీకాంత్ అప్ప, నిటలాక్షప్ప, ఎండి గౌస్, డి కిషన్ రెడ్డి, ఎల్ నరేందర్, జంగం సతీష్, మూశెట్టి కిష్టయ్య, గులాం దస్తగిరి, దోసని సంగమేశ్వర్, ప్రవీణ్, మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మృతి పట్ల సంతాపం ప్రకటించిన బి ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు

**మాజీమంత్రి పువ్వాడ ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత.**

**అక్షర విజేత ఖమ్మం :-**రఘునాథపాలెం మండలం రాంక్య తండా (చిన్న ఈర్లపూడి )గ్రామంలో ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అఫ్జల్ అనారోగ్యంతో మృతిచెందగా వారి భౌతికాయానికి పూలమాలలతో నివాళులర్పించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు వీరునాయక్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు యం.డి తాజుద్దీన్ ,మందడపు నర్సింహారావు,గుత్త రవి,లక్ష్మణ్ నాయక్,సూర్య, పువ్వాడఅజయ్ గారి వ్యక్తిగత సహాయకులు రవి కిరణ్ నగర పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ షకినా, 21 వ డివిజన్ ఇన్ చార్జి షేక్ ఉస్మాన్ వున్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అఫ్జల్ గారి కుటుంబ సభ్యులకు 10000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.



# హరీష్ రావు రాజీనామాకు సిద్ధమా..?

**కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందడి అశోక్ రెడ్డి**



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి**కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయరు, చేయలేరు అన్నావు దొంగ హామీ అన్నావు రుణమాఫీ చేసినట్లయితే రాజీనామా చేస్తాను అన్నావు. రాజీనామా సిద్ధమా అని కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల వరకు రుణమాఫీ జరిగిందన్నారు. 4 సంవత్సరాలలో మీరు చేసినట్లు లక్ష రూపాయలు కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని ప్రకటించిన విధంగా ఆగస్టు 15 లోపు చేస్తాను అనీ చెప్పి చేసి చూపించారు అని అన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మాట నిలబెట్టుకుంటుంది...అలగే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖరరెడ్డి రైతులకు రుణమాఫీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీది కాబట్టి ప్రస్తుతం తెలంగాణలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతుల అభివృద్ధి ధ్యేయంగా రైతు రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. ప్రతి గ్రామంలో రాష్టం మొత్తం రైతన్నలు పండుగ చేసుకుంటున్న తరుణం. రైతన్నల సంతోషానికి అవధులు లేవు. ఆనాడైనా ఈనాడైనా రైతుల పాలిట నిలబడ్డది కాంగ్రెస్ ప్రభుత్వం... కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతకాలం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కంటికి రెప్పలా కాపాడుతూ.... రైతుల పాలిట నిలబడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రైతుల అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. గత ప్రభుత్వం అనేక అప్పులు చేసి లోటు బడ్జెట్ తో అప్పుజెప్పిన తరుణంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలల లోపు అష్ట కష్టాలు పడి రైతన్న కోసం, రైతన్నకి ఇచ్చిన మాట కోసం, రైతు అభివృద్ధి కోసం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఏదైతే చెప్పిందో అది కచ్చితంగా చేసి చూపిస్తుంది. మీరు ఓట్ల కోసం దొంగ హామీల ఇచ్చి ప్రజలను మభ్యపెట్టే పార్టీ కాదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే కచ్చితంగా చేసి తీరుతుందని ప్రజలందరికీ తెలుసఅన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ రైతులకు రుణమాఫీ చెయ్యదు అని రుణమాఫీ చేస్తే నీ పదవికి రాజీనామా చేస్తానన్నావు కదా.. మీ రాజీనామా కొరకు తెలంగాణ రైతులు ప్రజలు ఎదురు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. మాట నిలబెట్టుకొని ప్రజల దృష్టిలో కనీస విలువలు కాపాడుకోవాలని అన్నారు.

## సిమెంట్ షాప్ ను ప్రారంభించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్

**అక్షర విజేత నిజాంసాగర్** నారాయణఖేడ్ నియోజికవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ లో నాగల్గిద్దా కి చెందిన అర్ధం సురేష్ షెట్ నూతన సిమెంట్ షాప్ ను జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ కుమారుడు నాగేష్ షేట్కార్ పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పీసీసీ సభ్యులు శంకరాయ్యస్వామి కలిసి రిబెన్ కాట్ చేసి షాప్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, సంజీవ్ పటేల్,భాను గౌడ్, కొండల్ రెడ్డి,భూసిరెడ్డి తదితరులు కలరు



## సుమన్ కరాటే బెల్ట్ కాంటెస్ట్

**అక్షర విజేత,పెబ్బేరు:**పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలో శుక్రవారం రోజు ఉదయం సుమన్ కరాటే ఆధ్వర్యంలో



కరాటే బెల్ట్ టెస్టు మాస్టర్ శ్రీనివాస్ అద్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కాంటెస్ట్ లో కథస్ బేసిక్ విభాగంలో నైపుణ్యం చూపించి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కారుపాకుల వెంకట రాములు విద్యార్థులకు బెల్టులు,సర్టిఫికెట్స్ అందజేసి వారిని అభినందించారని.ఈ కార్యక్రమంలో ఇన్ స్ట్రక్టర్ భీష్మనాథ్,విద్యార్థులు ట్వింకిల్ రెడ్డి,పవన్ కుమార్,శ్యాంకుమార్, చక్రధర్ సాగర్ ,మోక్షిత్ సాగర్ పోటీలో పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఆకాశాన్ని తాకిన పూల ధరలు

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** శ్రావణమాసంలో వరుస శు



భకార్యాలు, వరలక్ష్మీ వ్రతం కారణంగా నగరంలో పూల ధరలు మూడింతలు పెరిగాయి. వాతావరణ మార్పులతో పాటు దిగుబడి తగ్గడం పూల ధరలపై ప్రభావం చూపుతోందని పూల వ్యాపారులు చెబుతున్నారు. పట్టణంలో గత నెలలో మల్లెపూల ధర కేజీ 550 రూపాయలు, ఇప్పుడు వాటి ధర కేజీ 1500 రూపాయలు పలుకుతుంది. తెల్ల చామంతి ధర 200 రూపాయల నుండి 350 రూపాయల వరకు, పసుపు చామంతి ధర 150 రూపాయల నుండి 400 రూపాయల వరకు చేరింది. దీంతో పూలు కొనలేక, కొనక తప్పక ప్రజలు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

## రెండు కిలోల గంజాయి స్వాధీనం

**అక్షర విజేత రాజేంద్రనగర్**రాజేంద్రనగర్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీవీ ఎక్స్ప్రెస్ పిల్లర్ 162 పక్కనే ఉన్న ఖాళీ స్థలం నుండి ఒక బైకుపై వెళుతున్న భార్యాభర్తల పై అనుమానం వచ్చిన పోలీసులకు వారి దగ్గర తనిఖీలు చేయగా వారి దగ్గర నుండి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా షకీల్ అహ్మద్ అనే వ్యక్తి అని తేలింది తాండూర్ నుంచి తీసుకొని హైదరాబాద్ వచ్చి అమ్మకాలు చేసే ప్రయత్నంలో పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించేసరికి ఒకసారి అదుపులోకి తీసుకోగానే పూర్తి వివరాలతో సహా రెండు కేజీల గంజాయిని సీజ్ రెండు సెల్ ఫోన్లు ఒక బైక్ సీజ్చేసి కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్న అత్తాపూర్ పోలీసులు.



## మణికొండలో అక్రమ నిర్మాణాలపై కొరడా

అక్షర విజేత రాజేంద్రనగర్మణికొండ: జన చైతన్య లేఅవుట్ లాంకో హిల్స్ దగ్గర అదనపు అంత స్తులు నిర్మించిన



భవనాల పై అంతస్తులను శుక్రవారం టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ కూల్చివేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి. ప్రదీ పకుమార్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో తీసుకున్న అనుమతుల మేరకు మాత్రమే నిర్మాణా లను చేసుకోవాలని, లేదంటే కూల్చివేతలు తప్పవనిఅన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులను జారీ చేస్తున్న వాటిపై కొందరు అదనపు అంత స్తులు నిర్మిస్తున్నారని, అలాంటి వాటిని ఎట్టి పరిస్థితిలో సహించే లేదన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి భవనాలను హైడ్రా పూర్తి స్థాయిలో నీలమట్టం చేసే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సుగుణక్క జన్మదిన వేడుకలు



అక్షరవిజేత,జైనూర్ : కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్ అహేమద్ పార్టీ శ్రేణులు కలిసి శుక్రవారం జైనూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగం చేస్తూనే పేద ప్రజల సమస్యలపై పోరాడిన సుగుణక్క అని కొనియాడారు, ప్రజా నాయకురాలని అని అన్నారు. నిండు నూరేళ్ళు ప్రజా సేవ చేస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కూడ్మేత విశ్వనాథ్,
మాజీ వైస్ ఎంపిపి షేక్ రషీద్, మాజీ కో–అప్షన్ మెంబర్ ఫేరోజ్ ఖాన్, మాజీ ఎంపిటిసి అహేమద్ ఖాన్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ గంగారాం, మాజీ సర్పంచ్ సుదర్శన్,పెందుర్ ప్రకాష్, నాయకులు సయ్యద్ వాషిం, షేక్ ఇస్లాం ,చందన్ శావ్, రహీం, అమృత్ , హైదర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలో గల బాల్కొండ మండల నూతన ఎస్సైగా బి.నరేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాల్కొండ మండల నూతన ఎస్సై బి. నరేష్ మాట్లాడారు. శాంతిభద్రతల విషయంలో, మండలంలోని అన్ని



గ్రామాల ప్రజల, నాయకుల, సహకారంతో కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల ప్రతి సమస్యను పరిశీలించి, న్యాయం చేస్తామని నూతన ఎస్సై బి.నరేష్ అన్నారు. మండల ప్రజలు, నాయకులు ప్రతి ఒక్కరు తమ విధులకు సహకరించాలని బాల్కొండ మండల నూతన ఎస్సై బి.నరేష్ కోరారు.

# ఆప్యాయత చూపితే అందరూ మనవారే..

### పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రాములు బాధిత కుటుంబానికి అరవై వేల సిఎంఆర్ఎఫ్ చెక్కుతో సహాయం:

అక్షర విజేత,పెబ్బేరు: హైదరాబాద్ లో నివాస ముంటు జీవితం గడుపుతున్న విజయ్ కుమార్ చారి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని,తన సొంత మనుషులుగా భావించి,ఆప్యాయత తో మానవతా దృక్పథంతో పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా,వారు తక్షణమే స్పందించి చారికి సంబంధించిన వైద్య బిల్లుల నిమిత్తం అరవై వేల రూపాయల సిఎమ్ఆర్ఎఫ్ చెక్కుని శుక్రవారం రోజు విజయ్ కుమార్ చారికి అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్,సుబ్బయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.



### టిడిపి సీనియర్ నాయకులు
# చింతమనిడి అబ్బాయి జన్మదిన వేడుకలు....

అక్షర విజేత కోటనందూరు. తుని నియోజకవర్గం ఎన్ సురవరం పంచాయతీ మాజీ సర్పంచ్ మరియు టిడిపి సీనియర్ నాయకులు చింతమనీడి అబ్బాయి పుట్టినరోజు వేడుకలు సందర్భంగా తమ నివాసం వద్ద నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తేటగుంట పంచాయతీ మాజీ సర్పంచ్ గజ్జి అప్పలరాజు టిడిపి యువ నాయకులు పప్పు నవీన్ పప్పు బాబ్జి మరియు ఇతర గ్రామాల నుండి పలువురు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గజ్జి అప్పలరాజు మాట్లాడుతూ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మరియు టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేసి మరిన్ని పదవులు పొంది పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్కరికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. పలు గ్రామాల నుండి పేరూరి కృష్ణ. కొల్లి సత్యనారాయణ, కోన కన్నారావు, పప్పు నాగేశ్వరరావు, కొల్లి వెంకటేష్,కాశపు తాతారావు, పప్పు రాజు, గొర్ల విజయ్ కుమార్, మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# దుగ్యాల శ్రీనివాసరావు జయంతి సందర్భంగా అన్నదానం

అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిచెన్నూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ దుగ్యాల శ్రీనివాసరావు, 60వ జయంతి వేడుకలను స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని శ్రీనివాసరావు అనుచరుడైన వెల్తురు మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రాంత ప్రజలకు దుగ్యాల చేసిన సేవలు, చిరస్మరణీయం అన్నారు. చెన్నూరు శాసనసభ్యులుగా ఈ ప్రాంత ప్రజలకు, ఎన్నో సేవలు చేశాడని, నియోజకవర్గ అభివృద్ధికి, కర్తవ్యా దీక్షతో పని చేయడం జరిగిందన్నారు. ఆయన అకాల మృతి కారణంగా, ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఓ గొప్ప నాయకున్ని కోల్పోవడం, బాధాకరమన్నారు. శ్రీనివాస రావు లాంటి నాయకుడు ఇక లేడు ఇక రాడు అన్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఈ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీలోనే అనేకమంది నాయకులను కార్యకర్తలను, తయారుచేసిన ఘనత దుగ్యాలకే దక్కుతుందన్నారు. ఆయన అనుచరులుగా మమ్ములను పార్టీ కార్యక్రమాల్లో ముందుకు నడిపించిన శ్రీనివాసరావు ఆశయాలను చివరి వరకు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.



# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం మండల కేంద్రంలో ని శివ గంగా రాజరాజేశ్వరి రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, “అన్ని దానాలలో కన్నా అన్నదానం అత్యంత పవిత్రమైనది మరియు గొప్పదిగా పరిగణించబడుతుంది. ఇది భగవంతునికి సమీపంగా ఉండే మార్గం, ఎందుకంటే ఆకలితో ఉన్నవారికి భోజనం అందించడం మన ధర్మం,” అని అన్నారు.



ఆయన ఇంకా మాట్లాడుతూ, “ప్రస్తుతం సమాజంలో ఆకలి సమస్య చాలా తీవ్రమైంది. ఇలాంటి పరిస్థితుల్లో అన్నదానాన్ని ప్రోత్సహించడం మరియు అందరికీ సహాయం చేయడం మన బాధ్యతగా ఉంటుంది. దేవాలయాల్లో జరిగే ఇలాంటి పుణ్యకార్యాలకు మనమందరం స్వచ్ఛందంగా తోడ్పాటు అందించాలి,” అని అన్నారు. కిచెన్నగారి లక్ష్మారెడ్డి, గ్రామస్థులకు, దేవాలయాధికారులకు, మరియు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, “ఇలాంటి సేవా కార్యక్రమాలు సాఫల్యంగా సాగాలంటే అందరి సహకారం అవసరం,అని ఉద్ఘాటించారు. అంతేకాకుండా, ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని, సమాజంలోని అనారోగ్యకారులను సేవ చేయాలని పిలుపునిచ్చారు. మన సమాజంలో ఎవరికీ ఆకలి వేయకుండా ఉండాలని నా ఆకాంక్ష. ఈ విధంగా అన్నదానాన్ని ప్రోత్సహించడం మనం భగవంతుని ఆశీర్వాదంగా పరిగణించాలి,” అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేపా భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రఘు మారెడ్డి,ఆలయ చైర్మన్, అల్లే కుమార్, మాజీ ఎంపీటీసీ లాజర్,కాకి ఈశ్వర్ ముదిరాజ్, కున యాదయ్య, ఇజ్రాయిల్, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, మరియు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ని దర్శించుకున్న కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

### ఎండి తండాలో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం మండలం ఎండి తండాలో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,పాల్గొన్నారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.శుక్రవారం వరలక్ష్మి వ్రతం రోజు పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట జరగడం శుభసూచకం అన్నారు కేఎల్ఆర్.అమ్మవారి దయవల్ల ఎలాంటి అంటు రోగాలు, వైరస్ లు వ్యాప్తి చెందకుండా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు కిచ్చెన్న.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కాకి ఈశ్వర్, కూన యాదయ్య, మురళీధర్ రెడ్డి, రాకేష్ గౌడ్,సహా కాంగ్రెస్ నాయకులు, యువజన నేతలు పాల్గొన్నారు.



# జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా నాయిని జైపాల్ పోటీలో

### చారకొండ మండలలం తిమ్మాయిపల్లి అభ్యర్థి

**అక్షరవిజేత,చారకొండ:**నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన నాయిని జైపాల్.నాగర్ కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పోటీలో ఉన్నారు.తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ జిల్లా డిసిసి అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీలో ఉన్నారు.నేను నాగర్ కర్నూల్ జిల్లా తో పాటు చారకొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ కొరకు క్రియాశీలక పాత్ర పోషిస్తూ, జిల్లా యూత్ విభాగానికి అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్తానని,కనుక జిల్లా యువజన నాయకులు మీ ఓటు జిల్లా



యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సీరియల్ నెంబర్ 5 పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని కోరుతూ మీ బడుగు బలహీన వర్గాల బిడ్డ యువకులు నాయిని జైపాల్ కోరడమైనది.

# జిల్లా ప్రజలు పాడిపంటలతో చల్లగా ఉండాలి

**అక్షర విజేత, మోర్తాడ్** : బాల్కొండ నియోజకవర్గంలోని బాల్కొండ మండలంలో గల చిట్టాపూర్ గ్రామంలో జరుగుతున్న మల్లన్న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తో పాటు బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గ్రామస్తుల కోరిక మేరకు విచ్చేసి, మల్లన్న ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి, విగ్రహ ప్రతిష్ఠాపన గావించారు. విగ్ర ప్రతిష్ఠాపన సందర్భంగా ఆలయ పూజారి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డికి, బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గున్నాల వెంకటేష్కు ప్రత్యేక పూజలు జరిపించి, ఘనంగా సన్మానించి, షట గోపంతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ జిల్లా ప్రజలు, రాష్ట్ర ప్రజలు పాడిపంటలతో, ఇలా పాపలతో చల్లగా ఉండాలని ఆ మల్లన్న దేవుని వేడుకున్నట్లు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఇవ్వడమే కాకుండా, మళ్లీ రాష్ట్ర ప్రజలు తెలంగాణకు పట్టం కట్టడం పట్ల, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని గ్రామాల అభివృద్ధి పథంలో కృషి జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండాల వెంకటేశులు పేర్కొన్నారు. తమను ఆ విగ్రహ స్థాపనకు ఆహ్వానించినందుకు గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మహిళా లోకం బిఆర్ఎస్ పార్టీని కనుమరుగు చేస్తారు

**అక్షర విజేత, మోర్తాడు :** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ రాష్ట్ర మహిళలు తగిన గుణపాఠం చెప్పి పార్టీని కనుమరుగు చేస్తారని మోర్తాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, మాజీ ఎంపీపీ లు, గిర్మాజీ లడ్డు గంగాధర్, కల్లెడ చిన్నయ్య, జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తీగల సంతోష్, మండల కిసాన్ కేత్ పార్టీ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ బూత్ పురం మైపాల్, మండల ఎస్టి సెల్ కన్వీనర్ సుధీర్ నాయక్, పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం రోజున మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళలు ఉచిత బస్సు అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ అమలు చేసిన ఉచిత బస్సులో మహిళలు బ్రేక్ డాన్సులు చేసుకొంటూ ప్రయాణం చేయాలని, కాంగ్రెస్ మహిళా మంత్రి సీతక్కపై సైతం అవమానకర వ్యాఖ్యలకు నిరసనగా మోర్తాడ్ ముందుగాల జాతీయ రహదారిపై మండల కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, మండల, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ధర్నా, రాస్తారోకో, కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మోర్తాడ్ తాసిల్దార్ ఎన్.సత్యనారాయణకు మండల కాంగ్రెస్ నాయకులు అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్న సదుద్దేశంతో ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి కుటుంబానికి సిలిండర్లో 500 రూపాయల సబ్సిడీ, స్వయం సహాయక గ్రూప్ మహిళలకువడ్డీ లేని రుణాలు అందిస్తూ కృషి చేస్తుంటే, ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర మహిళల పట్ల, మంత్రి సీతక్క పట్ల అవమాన కరరీతిలో వ్యాఖ్యానించడం పట్ల పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించి, మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. కేటీఆర్ వెంటనే మహిళా లోకానికి మీడియా సమక్షంలో క్షమాపణ చెప్పాలని, లేనియెడల చైతన్యం చెందిన మహిళ లోకం మహిళలతో ఉద్యమాలను నిర్వహించి, బిఆర్ఎస్ పార్టీనీ అడ్రస్సు లేకుండా మహిళలు కనుమరుగు చేస్తారని వారు వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అర్గుల్ రమేష్, రాజశేఖర్ రెడ్డి, మారోడి సురేష్, గడ్డం అనిల్ రెడ్డి, మైనార్టీ నాయకులు నజీర్, మాజీద్, హర్షద్, పాల్గొన్నారు.



# పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం మండలం ఎండి తండాలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవతా విగ్రహ ప్రతిష్ట



కార్యక్రమానికి హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,వారికి ఎండి తాండ మాజీ సర్పంచ్ రాజు నాయక్, గ్రామపెద్దలు పూజా ఫలాలు అందించి శాలువతో సత్కరించారు. సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ చక్కటి వాతావరణంలో పెద్దమ్మ తల్లి మందిర నిర్మాణం చాలబాగుంది అమ్మవారు ఎండి తాండ వాసులతో పాటు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలను చల్లాగా చూడాలని అన్నారు,ఈ కార్యక్రమాలలో పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి , సీనియర్ నాయకులు పోచారం.సుధాకర్ రెడ్డి ,కర్రోళ్ళ చెంద్రయ్య ,మునగపాటి నవీన్ ,మాజీ సర్పంచ్ లు మంత్రి రాజేష్ ,బండారు లింగం ,రాజమోని.రాజు ,కాడమోని.ప్రభాకర్ వారు,అల్లే శ్రీశైలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మరియు వివిధ పార్టీలకు చెందిన నాయకులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# 20న రావిర్యాలకు భట్టి విక్రమార్కరక

### శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాలకు ఆహ్వానం



కేఎల్ఆర్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎంను కలిసిన రావిర్యాల గ్రామస్తులు మహేశ్వరం మండలం రావిర్యాల గ్రామంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కను ఆహ్వానించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, సహా రావిర్యాల గ్రామ స్తులు.ఈనెల 20న రావిర్యాల గ్రామంలో అమ్మవారి కల్యాణోత్సవం, బోనాలు, ఘటాల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం విక్రమార్క, ఈనెల 20న రావిర్యాలకు రానున్నారని కేఎల్ఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, సహా మహే శ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**అక్షర విజేత గజ్వేల్:**సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం



పాములపర్తి గ్రామంలో శుక్రవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన మంగి కిషన్ కు 57000రూపాయలు చెక్కును తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రంఅందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,మాజీ నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ హరి పంతులు,బిసి సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య,మాజీ ఎంపిటిసి రాజేష్,సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి,కిష్ట గౌడ్,మేకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసిన మున్సిపల్ కమిషనర్



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ నగరంలో శు క్రవారం తెల్లవారుజామున నిజామాబాద్ నగర మున్సిపల్ కమిషనర్ మంద మకరంద వివిధ డివిజన్ లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ శానిటేషన్ లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విష జ్వరాలు ప్రబలకుండా ఎప్పటికప్పుడు చెత్త సేకరణలు శానిటేషన్ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపెట్టి నగర పాలక సంస్థకు ఎలాంటి మచ్చ తేకుండా ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని ఆయన ఉద్యోగులను, అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఏ సమస్య వచ్చినా వెనువెంటనే పరిష్కరించాలని, ఆ సమస్యను వెంటనే తనకు తెలియపరచాలని ఆయన అధికారులను ఆదేశించారు.

కస్తూర్బా విద్యాలయాల సముదాయాన్ని తనిఖీ...

నిజామాబాద్ పరిధిలోని 2వ డివిజన్ ప్రాంతంలో ఉన్న కస్తూర్బా విద్యాలయాల రెసిడెన్షియల్ సముదాయాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ మంద మకరంద పరిశీలించారు. అక్కడ విద్యార్థులకు బోజన వసతులు, శు భ్రత, పారిశుధ్యం ఇతర విషయాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురు కాకుండా ఉండేందుకు నగరపాలక సంస్థ అధికారులకు, ఎడ్యుకేషన్ డిపర్మెంట్ అధికారులకు విద్యాసముదాయాల అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

# లక్ష్మీదేవి చిత్రాన్ని టీ పొడితో అద్భుతంగా చిత్రించి వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు తెలిపిన రామకోటి రామరాజు




అక్షర విజేత గజ్వేల్ :శ్రావణంలోని వరలక్ష్మీ వ్రతం శుభ సందర్భాన్ని పురస్కరించుకొని టీ పొడిని ఉపయోగించి లక్ష్మీదేవి అపురూప చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు తెలిపి తన ఆధ్యాత్మిక భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అన్నారు. మహిళలందరు కూడ వరలక్ష్మీ వ్రతాలలో పాల్గొని లక్ష్మీదేవి ఆశీస్సులు పొందుతారన్నారు.

## ప్రెస్ క్లబ్ (ఎలక్ట్రానిక్ మీడియా) దేవరకొండ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

దేవరకొండ

. దేవరకొండ డివిజన్ ప్రెస్ క్లబ్ (ఎలక్ట్రానిక్ మీడియా)నూతన కమిటీ అధ్యక్షులుగా.నర్రా భానుచందర్, ప్రధాన కార్యదర్శిగా నల్లగాస్ నవీన్ కుమార్ యాదవ్, కోశాధికారిగా సముద్రాల వేణు. ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ శాలువా కప్పి సన్మానించారు. ఎలక్ట్రానిక్ మీడియా సభ్యుల సమస్యలు పరిష్కరిస్తానని,అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇళ్లపట్టాలు అందజేసి ఇల్లు నిర్మించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రెస్ క్లబ్ (ఎలక్ట్రానిక్ మీడియా) ఎన్నికైన సభ్యులను జర్నలిస్టు మిత్రులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆంజనేయులు యాదవ్, హాథిరాం నాయక్, వంగాల రమేష్ చారి, సంకోజు మణికంఠ చారి, వర్కాల పాండు తదితరులు పాల్గొన్నారు.

# బేకరీకంచ స్కిల్ హబ్ సిటిగా నాల్గొ నగరం

ప్రపంచ స్థాయి విద్యను పేదలకు అందిస్తాం కేఎల్ఆర్

భూములిచ్చిన రైతన్నలకు ఒకే చోట అభివృద్ధి చేసిన స్థలాలు ఇస్తాం

అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ బేకరీకంచ గ్రామంలో ఫార్మా ఇండస్ట్రీస్ కు భూములిచ్చిన రైతన్నలకు ఒకచోట అభివృద్ధి చేసిన ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఇవాళ నాల్గొ నగరంగా రూపుదిద్దుకుంటున్న కందుకూరు మండలం బేగరికంచ సహా పలు ప్రాంతాల్లో పర్యటించారు కేఎల్ఆర్.విద్య, వైద్యం, పర్యావరణహితమైన ఫార్మా, టౌన్ షిప్స్ నిర్మాణం, మెట్రో రైలు రాకతో ఈ ప్రాంతం మరో కోకపేట కానుందని కేఎల్ఆర్ జోస్యం చెప్పారు.ఈ ప్రాంతంలో భూముల విలువ భారీగా పెరగనుందని అందుకే... భూములు అమ్మకోవద్దని సూచించారు.ఈకార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు, జడ్పిటిసి జంగారెడ్డి , స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళలకు బెషరతుగా కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన ఏరుగట్ల గ్రామ బస్టాండ్ ప్రాంతంలో ఏరుగట్లమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమదేవా రెడ్డి ఆధ్వర్యంలో ఎర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన ధర్నా, రాస్తారోకో, కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం నిరసన కార్యక్రమానికి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించి, కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత నిచ్చి, అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు, ఉచితబస్సు ప్రయాణం, ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలిండర్ పై500 రూపాయల సబ్సిడీ అందిస్తున్నారని, అంతేకాకుండా స్వయం సహాయక గ్రూపు మహిళల కు వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, పలు మార్కెట్ రంగాలలో సైతం మహిళలు అభివృద్ధిలో రాణించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఎంతో చేస్తున్నారని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. అనతి కాలంలోనే, రైతాంగాన్ని, మహిళలను అన్ని రంగాలలో రాణించి అభివృద్ధి పతంలో ముందుకు సాగేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుంటే, ఓర్వలేని కేటీఆర్ మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తూ



బ్రేకు డ్యాన్సులు చేసుకుంటూ అవమానకర రీతిలో మాట్లాడడం, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలను కేటీఆర్ అవమానపరిచారని, వెంటనే రాష్ట్ర మహిళా లోకానికి కేటీఆర్ బెషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నేతలు, నాయకులు, ఇదేవిధంగా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందన్నారు. మహిళల పట్ల అవమానకర రీతిలో వ్యాఖ్యానించిన కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని, లేనియెడల తెలంగాణ రాష్ట్ర మహిళలు బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్గట్ల మండల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివనోళ్ల శివకుమార్, మాజీ ఎంపీటీసీ. ఆడే%శీ%గంగ ప్రసాద్, ముసుకుమోహన్, లింగారెడ్డి, సీనియర్ నాయకులు జీవన్, లింగారెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నా భావు సాఠే జయంతి వేడుకల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో సాహిత్య రత్న, లోక శాహిర్ అన్నా భావు సాఠే 104వ జయంతి వేడుకలలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారుఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే మద్నూర్ మండల కేంద్రంలోని అన్నా భావు సాఠే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారుఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఏటా మహనీయుల జయంతి వేడుకలు జరుపుకోవడమే గాక చూపించిన మార్గాల్లో నడవాలని ఆశయ సాధనల కోసం పునరంకితం కావాలని సూచించారుయువత చెడు అలవాట్లను వదిలేసి సన్మార్గంలో నడవాలాని ఆశించారుజుక్కల్ నియోజకవర్గంలో దళితులు ఇంకా సొంత ఇళ్లు లేక ఉపాధి అవకాశాలు లేక అత్యంత పేదరికంతో దయనీయ స్థితిలో బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారుసమాజంలో ఆర్థిక అసమానతలు తొలగిపోయి అందరూ గౌరవంగా జీవించాలంటే అది కేవలం విద్య వల్లే సాధ్యం అవుతుందని అన్నారు..అందుకే అందరూ తమ పిల్లలను బాగా చదివించాలని కోరారు..

దళిత గిరిజన బడుగుబలహీన వర్గాలకు చెందిన పిల్లల విద్యాభివృద్ధికి తాను కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో జుక్కల్ ప్రజలు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే కు పుష్పగుచ్ఛంతో స్వాగతించిన తహసీల్దార్

అక్షరవిజేత, పాపన్నపేట మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కు పాపన్నపేట తహసిల్దార్ లక్ష్మణ్ బాబు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మండల కేంద్రమైన పాపన్నపేట మండల పరిషత్ సమావేశం మందిరంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు తహసీల్దార్ లక్ష్మణ్ బాబు పుష్పగుచ్ఛం అందజేశారు. పాపన్నపేట మండల పరిధిలోని 45 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే రోహిత్ రావు చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, మెదక్ జిల్లా రైతు కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు లింగన్నగారి మల్లప్ప, ఆకుల శ్రీనివాస్, శెట్టి శ్రీకాంత్ అప్ప, ఎండి గౌస్,కళ్యాణాలక్ష్మి లబ్ధిదారులు తదితర నాయకులు పాల్గొన్నారు.



అక్షర విజేత

# జక్రాన్ పల్లిలో రజకులపై వీడీసీల దౌర్జన్యం

–రజకులను గ్రామం నుండి బహిష్కరణ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్ పల్లి గ్రామంలో గ్రామ బహిష్కరణ చేసిన



వీడీసీలపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రజకుల సంఘం జిల్లా సభ్యులు చింతకుంట శంకర్, ప్రధాన కార్యదర్శి నరేష్, జక్రాన్ పల్లి రజకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో ఎవరైనా తమతో మాట్లాడితే జరిమానా విధిస్తామంటూ వీడీసీలు హుకుం జారీ చేశారని రజక సభ్యులు ఆరోపించారు. తమపై ఆంక్షలు విధిస్తూ గ్రామ బహిష్కరణ గత నెలలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా నాన్ బెయిలబుల్ కేసు కూడా నమోదు చేయడం జరిగిందని చెప్పారు. కానీ ఇప్పటివరకు వీడీసీలను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. అంతేకాకుండా రెండు రోజుల క్రితం తమపై కేసులు నమోదు చేస్తారా అంటూ భయభ్రాంతులకు గురి చేస్తూ తమపై దాడి చేశారని రజకులు ఆరోపించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి ఉత్సవ సభలో డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు సన్మానం



అక్షర విజేత నర్సంపేట /హైదరాబాద్ లోని చిక్కడపల్లి కల్లు కాంపౌండ్ ఎదురుగా బాలగోని బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన దళిత బహుజన విప్లవ వీరుడు స్వయం పరిపాలకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి ఉత్సవ సభన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బాలగోని బాలరాజు గౌడ్, అయిలి వెంకన్న గౌడ్ మరియు ఎలికట్టి విజయ్ కుమార్ లు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను శాలువా కప్పి సన్మానించారు. ఈ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి ఉత్సవ సభ బీసీ సంఘం గౌడ కుల సంఘ నాయకులు బీసీ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క పై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు

కేటీఆర్ పై మండిపడ్డ ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం :

తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ రాష్ట్ర మంత్రి సీతక్క పై చేసిన అనుచిత వ్యాఖ్యలను స్పందిస్తూ ఎంపీ రఘురాం రెడ్డి సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జరిగిన విలేకరుల సమావేశం లో ఖండిస్తూ మండిపడ్డారు. ఆడపడుచులను అనే మాటలు కావని, మీ పార్టీలో ఆడపడుచులను ఇలాగే గౌరవిస్తారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్,రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,ఈ కార్యక్రమం లో పట్టణ కౌన్సిలర్స్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కేటీఆర్ మహిళలకు క్షమాపణ చెప్పాలి

కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి

అక్షర విజేత మహేశ్వరంతెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవం దెబ్బతినేలా మాట్లాడిన, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, కేటీఆర్, మహిళ సమాజానికి క్షమాపణలు చెప్పాలి.తెలంగాణ మహిళల పైన చేసిన అనుచిత వాఖ్యలను వెంటనే ఉపసమరించుకొని.మహిళ సమాజనికి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.హైదరాబాద్ కర్మన్ ఘాట్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి , మహిళలతో కలసి. కేటీఆర్,దిష్టిబొమ్మ దగ్దం చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్ ప్రయానంతో, ప్రజలలో వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేక, మతిస్థిమితం కోల్పోయి, తెలంగాణ మహిళ సమాజ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారు, కేటీఆర్,ఒక ప్రధానమైన ప్రతిపక్ష పార్టీలో ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలు, కార్యక్రమాలకు.తనవంతుగా సలహాలు సూచనలు చేస్తూ.తెలంగాణ ప్రాంత ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఉండాలి, కానీ తెలంగాణ సమాజం సిగ్గుపడేలా మాట్లాడం అనేది కేటీఆర్ యొక్క అనాలోచిత విధానానికి, అహంకారానికి నిదర్శనం పేర్కొన్నారు. కేటీఆర్, తెలంగాణ ప్రాంత మొత్తం ఆడపడుచులతో పాటు, తన ఇంటి ఆడపడుచులను కూడా అవమానపరిచిన విధంగా మాట్లడడం చాలా బాధకరమని అని పోర్కొన్నరు.ఇప్పటికైనా కేటీఆర్, తన ఆలోచనా విధానాన్ని మార్చుకొని, తను చేసినాాక్యాలను ఉపసమరించుకొని తెలంగాణ



మహిళ సమాజానికి క్షమాపణలు చెప్పాకపోతే, మహిళలందరం కలసి కేటీఆర్, నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కేటీఆర్, మీదతెలంగాణ మొత్తం పోలీస్ స్టేషన్లు లోను మరియు మహిళ కమిషన్ కు కూడా పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి సిద్ధిలా దశరథ్,మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి, మాజీ కర్మంఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, ఎదుదొడ్ల సురేందర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ సుధీర్ రెడ్డి మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు పద్మ, జిల్లెలగూడ జడ్పీహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ గంగమ్మ, మాజీ వార్డ్ మెంబర్ కీసరి యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా అఫీషియల్ స్పొక్ పర్సన్ వరికుప్పల సుధాకర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ సిద్ధిశ్వర్ చారి, ఫోర్త్ వార్డ్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పైళ శేఖర్ రెడ్డి,మట్ట సత్యనారాయణ గౌడ్ కోళ పరుశురాం, కే సంతోష్ విజయ రెడ్డి, సుభాష్ రెడ్డి పాల్గొన్నారు,

# కమిషనర్ ఉపేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే గాంధీ.

అక్షరవిజేత,శేరిలింగంపల్లి :శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో కమిషనర్ ఉపేందర్ రెడ్డిని ఎమ్మెల్యే గాంధీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని ,అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలనిఅదేవిధంగా మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని, శ్రీదేవి థియేటర్ నుండి అమిన్ పూర్ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టాలని, గంగారాం హనుమాన్ దేవాలయం ప్రధాన రహదారి నుండి అపర్ణ వరకు లింక్ రోడ్డు పనులు త్వరితగతిన ప్రారంభంయ్యేలా చూడలాని, ప్రజఅవసరాల దృష్ట్యా లింక్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని,కూడలి ల సుందరి కరణ చేపట్టాలని,చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని, మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. దీని పై జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.



# కేటీఆర్ దిష్టిబొమ్మ దహానం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద శుక్రవారం కాంగ్రెస్ నాయకులు దగ్దం చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే, బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ కించపరిచేలా మాట్లాడడం సరికాదన్నారు. మహిళలను అవమానించేలా మాట్లాడడంపై మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కించపరుస్తూ కేటీఆర్ వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. రాష్ట్రంలో ఉన్న మహిళలను కించపరిచేలా గురువారం మాజీ మంత్రి కేటీఆర్ ఉచిత బస్సులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది వృధా అని, అందులో మహిళలు పబ్బు డాన్సులు చేసేలా పనికిస్తాయి తప్ప, ప్రజలకు పనిచేయవని అహంకారంగా మాట్లాడడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఈ సందర్భంగా కేటీఆర్ కు చెప్పులతో బుద్ధి చెప్పి ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ ఘటనపై జిల్లాకు చెందిన మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని, ఆ పార్టీకి గౌరవం ఏమాత్రం లేదని వారు విమర్శించారు. అనంతరం మాజీ మేయర్ ఆకుల సుజాత మాట్లాడుతూ మహిళలపై అసభ్యకరంగా మాట్లాడిన కేసీఆర్ కు ఎప్పుడైనా నిజామాబాద్ పర్యటనకు వస్తే చెప్పుల దండతో సన్మానం చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే మహిళకు గౌరవంగా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం ఇవ్వడంతో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నందుకే ఓర్వలేక కేటీఆర్ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సీనియర్ నాయకులు గడుగు గంగాధర్, నరాల రత్నాకర్, ఆకుల శ్రీశైలం, ప్రమోద్, ఖయ్యూం, కాంగ్రెస్ మహిళా నగర అధ్యక్షురాలు రేవతి, మల్లికా, అపర్ణ, మీనా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, వేణురాజ్ సమోర్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అబద్ధం అనే మాట కూడా ఆత్మహత్య చేసుకునేలా ఉంది

–బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తుంటే, అబద్ధపు మాట కూడా ఆత్మహత్య చేసుకునేలా ఉందని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. రైతుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రోజుకో అబద్ధపు అసత్యపు ప్రకటనలు చేస్తూ కాలం వెల్లడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ఆయన విమర్శించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్రెడ్డి విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు చూసి అబద్ధం కూడా ఆత్మహత్య చేసుకునేలా ఉందంటూ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్రెడ్డి రూ.31వేల కోట్ల రైతు రుణమాఫీ చేస్తామని ఉత్తర కుమార ప్రగల్భాలాలు పలికారన్నారు. కానీ చివరకు రూ.17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షుడు రెవంత్ రెడ్డి



ఎక్కిడికి వెళ్లినా రుణమాఫీపై దేవుళ్లపై ఒట్లు పెడుతూ అబద్ధాలు చెప్పారని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఇంకా 14 లక్షల మంది రైతులకు రుణాలు మాఫీ కాలేదని పేర్కొన్నారు. రుణ మాఫీని పూర్తిగా అమలు చేయలేని వారు హరీశ్ రావును రాజీమానా చేయాలనడం హాస్యాస్పదమన్నారు. రుణమాఫీ కొందరికే ఇచ్చి, రైతు బంధు నిలిపివేశారని ఆరోపించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, బిఆర్ఎస్ నాయకులు సిర్ప రాజు, రవిచందర్, మురళి పాల్గొన్నారు.

# బీసీ కాలనీలో చేతిపంపు రిపేరు చేయించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ముంత మల్లయ్య యాదవ్

**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల కేంద్రంలో శుక్రవారం నాడు బీసీ కాలనీలో చేతిపంపు పని చేయక గత కొన్ని నెలలు కావస్తుంది. గ్రామంలో ప్రజా ప్రతినిధులు లేక గ్రామం రోజురోజుకు కుంటి పడుతుందని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ముంత మల్లయ్య యాదవ్ ముందుకు వచ్చి బీసీ కాలనీలో పనిచేయని చేతిపంపు రిపేరు చేయించి ఆ కాలనీవాసులు నీళ్ల కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా రిపేరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రోజురోజుకు సమస్యల కుంపటి పెరుగుతుంది. గ్రామంలో ప్రజా ప్రతినిధులు కాలం అయిపోయినందుకు పట్టించుకోవడానికి ఎవరూ లేకుండా పోయారని గ్రామ ప్రజలు అనుకోవద్దని గ్రామ పెద్దగా బిఆర్ఎస్ పార్టీ నుండి గ్రామంలో సమస్యలను పరివేక్షణ చేసి తక్షణమే నెలకొన్న సమస్యలను పూర్తి చేయిస్తున్నానని వారు అన్నారు. ఇదే కాకుండా అమ్మాయి పల్లి రోడ్డు వైపు ఉన్నటువంటి రంగారెడ్డి మైసమ్మ కాడ చేతి పంపు పని చేయక భక్తులు నీళ్ల కోసం అనేకమైన ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి వెంటనే గత వారం క్రితం చేతిపంపును రిపేరు చేయించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు నెంబర్ కృష్ణయ్య,పాము మదిలేటి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# రాంసాగర్ గ్రామంలో బిసి కమిటీ హాల్ యాదవ సంఘం ప్రారంభం

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని రాంసాగర్ గ్రామంలో బి.సి కమిటీ హాల్ (యాదవ సంఘం) ను 16/8/24 శుక్రవారం రోజున సాయంత్రం రాం సాగర్ గ్రామ యాదవ సంఘం పేద్ద గోల్ల గంగుల మల్లయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. అనంతరం యాదవ సంఘం పెద్ద గొల్ల గంగుల మల్లయ్య మరియు తాజా మజీ సర్పంచ్ తాడూరి రవీందర్ మాజీ జడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, మాజీ ఎంపీపీ తోకల ఉమారాణి, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ గౌడ్, ఎంపిటిసి లింగంపల్లి కవిత కనకరాజు, పి.ఎ.సీ.ఎస్ డైరెక్టర్ బత్తిని నరసింహులు గౌడ్, కొమురవెల్లి గౌరాయి పల్లి మాజీ ఎంపిటిసి కొయ్యడ శ్రీనివాస్ రాజమణి, కొమురవెల్లి టెంపుల్ మాజీ డైరెక్టర్ లింగంపల్లి శ్రీనివాస్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చింతల రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాం సాగర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఏసిరెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య, మాజీ ఉపసర్పంచ్ అక్కినపల్లి నరసింహారెడ్డి, గంగుల ఐలయ్య, పాకనాటి కొండల్, యూత్ అధ్యక్షులు పయ్యావుల రమేష్, మండల కార్యదర్శి సిహెచ్ విజేందర్ రెడ్డి, దూల రాజయ్య, గుజ్జ రాములు, కొండపాక రవి, కొండపాక మల్లేశం, తాడూరి మల్లేశం తాడూరి రమేష్, గుజ్జ రాములు, బిజెపి జిల్లా నాయకులు బురుగు సురేష్ , అధ్యక్షులు నాగరాజు, కర్ణాకర్, అఖిలపక్ష నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న అన్ని కులాల సంఘాల పెద్ద మనుషులు పాల్గొనడం జరిగింది.





# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**అక్షర విజేత గజ్వేల్ :** మర్కుక్ మండలం పాతూరు గ్రామంలో బోయిని నితిన్ తండ్రి శ్రీనివాస్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కు రూపంలో విడుదలైన నిధులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్ బాధితులకు మండల కాంగ్రెస్ నేతల సమక్షంలో అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఉండి భరోసా కల్పించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు,మండల మాజీ యూత్ అధ్యక్షులు నర్సింలు, గ్రామ అధ్యక్షుడు నర్సింలు గ్రామ వార్డు సభ్యులు, కనకయ్య, నర్సింలు, శ్రీను, సాయిలు మహంకాళి, మధు, కరుణాకర్, బాబు, నరసింహులు, మల్లేశం, వెంకటేష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సిమెంట్ షాప్ ను ప్రారంభించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్

**అక్షర విజేత,నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపల్ లో నాగల్గిద్దా కి చెందిన అర్ధం సురేష్ షెట్ నూతన సిమెంట్ షాప్ ను జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ నాగేష్ షేట్కార్ పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్



, పీసీసీ సభ్యులు శంకరాయ్యస్వామిగార్లతో కలిసి రిబెన్ కాట్ చేసి షాప్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, సంజీవ్ పటేల్,భాను గౌడ్, కొండల్ రెడ్డి,భూసిరెడ్డి తదితరులు ఉన్నారు.

# చొప్పదండిలో అక్సా మస్జిద్ నూతన కమిటీ నియామకం





**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని అక్సా మస్జిద్ యందు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. కమిటీ ప్రెసిడెంట్ గా ఎండి సాదుల్లా,వైస్ ప్రెసిడెంట్ గా ఎండి అజ్గర్ అలీ, ఎండి అహ్మద్ హుస్సేన్,ఎండి వలి మొహమ్మద్ లు, జనరల్ సెక్రెటరీగా ఎండి ముస్తఫా,ఎండి షంషుద్దీన్, ఎండి ఫయాజ్ ఎండి ఉబేద్ లు, క్యాషియర్ గా ఎం ఏ జలీల్,ఎండి నాజర్ మరియు పలువురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు

# ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు..

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**శ్రావణ శుక్రవారం సందర్భంగా శంకరంపేట మండల వ్యాప్తంగా అతి పవిత్రంగా భావించే వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. పలు దేవాలయాల్లో శ్రావణ శోభ కొట్టొచ్చినట్టు కనిపించింది. పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో వేద పండితులు మహేష్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక వ్రతాలు, కుంకుమార్చనలు ఆచరించి అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సౌభాగ్యాన్ని ప్రసాదించు. తల్లి లక్ష్మీ దేవి అంటూ అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు దాదిగారు గంగాధర్, ప్రధానోపాధ్యాయులు వీరప్ప, క్రాంతి లాల్, పల్లెబోయిన పున్నయ్య సీతారామ రావు దేశ్పాండే, జైహింద్ రెడ్డి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ప్రతాప్ రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన సంజయ్ కుమార్

**అక్షర విజేత గజ్వేల్ :**సిద్ధిపేట జిల్లా మార్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ గ్రామానికి చెందిన సీనియర్



నాయకుడు గడీల జయరాములు, సుజాత దంపతుల కుమారుడు యువ నాయకుడు సంజయ్ కుమార్ ముదిరాజ్ వివాహ ఆహ్వాన పత్రికను శుక్రవారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రాజమౌళికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగరావు, గుంటుకు రాజు, గంగిశెట్టి రవీందర్, ఎన్సీ శ్రీనివాస్, నవాజ్ మీరా, గడియారం స్వామి చారి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# మర్కుక్ మండలంలోని ప్రజలందరికీ పోలీసు వారి విజ్ఞప్తి

**అక్షర విజేత గజ్వేల్ :**సిద్దిపేట పరిసర ప్రాంతాల



చుట్టుపక్కల ఉన్నటువంటి జిల్లాలలో గత వారం రోజులుగా గ్రామ శివారులో తాళం వేసిన ఇంట్లో దొంగతనాలు జరుగుతున్నాయి. మర్కుక్ మండలలోని వివిధ గ్రామాల ప్రజలు మీ గ్రామంలో మీరు ఎవరైనా ఇంటిని తాళం వేసి వేరే గ్రామానికి వెళ్ళినట్లయితే మీ ఇంట్లోని డబ్బులు బంగారాన్ని పక్కవారింట్లో కానీ,వేరే దగ్గర గాని తెలిసిన వారింట్లో గాని జాగ్రత్త పరుచుకోవాలి అని ఎస్సై దామోదర్ అన్నారు. మీ గ్రామాలలో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు వచ్చినట్లయితే సమాచారంను 100 కు డయల్ చేయండి. మర్కుక్ పోలీస్ స్టేషన్ ఈ కింది నంబర్ లకు సంప్రదించగలరు. 8712667341 8712667464

# డీఎస్పీ శ్రీధర్ రెడ్డిని సన్మానించిన బులియన్ మర్చంట్స్ అధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు

**అక్షరవిజేత కోదాద**ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డిని కోదాడ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోదాడ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు, బులియన్ మర్చంట్స్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, నలమాద సాయి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్ అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. డీఎస్పీ శ్రీధర్ రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛంతో అభినందించారు.




# కేటీఆర్ మహిళలందరికీ క్షమాపణ చెప్పాలి

**అక్షరవిజేత,చొప్పదండి:**తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంలోని ఉచిత బస్సు ప్రయాణం పట్ల, అందులో ప్రయాణం కొనసాగిస్తున్న పేదింటి మహిళల్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు వైఖరిని తప్పుపడుతూ చొప్పదండి మండల, పట్టణ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వారి పరిపాలనలో మహిళలకు కనీస గౌరవ, మర్యాదలు ఇవ్వకుండా వారికి ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించకుండా నిర్లక్ష్యం చేశారని దీన్నిబట్టి వారికి మహిళలపై ఉన్న గౌరవం ఏపాటిదో అందరికీ తెలిసిన విషయమే అన్నారు. కనీసం అధికారం కోల్పోయి ప్రతిపక్షంలో ఉన్నపటికీ వారి ప్రవర్తనలో మార్పు రాకుండా, మహిళలను కించపరిచేలా రికార్డింగ్ డాన్సులు చేసుకొమ్మంటూ మాట్లాడటం వారి దొరతనాన్ని నిదర్శనమన్నారు. మొన్నటి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టినప్పటికీ వారి అహంకార ధోరణి మార్చుకోలేదని, ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా నోరు అదుపులో పెట్టుకుని బేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ తిరిగినా మహిళలచే చీపురు దెబ్బలు తప్పవని హెచ్చరించారు.



కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు చిలుముల స్వప్న, పట్టణ అధ్యక్షురాలు గుంటి స్వరూప, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, పత్తిపాక నరేష్, నాయకులు నిజానపురం చందు, కట్టెకోల లక్ష్మన్, దూస కైలసపతి, పెద్ది రాజేందర్, కోలపురి శ్రీకాంత్, గడమల్ల గంగారాం, జక్కుల జనార్ధన్, రవీందర్ రెడ్డి, మామిడి శ్రవణ్, ఈర్ల కుమార్, పాలూరి ప్రసాద్, జహంగీర్, కళ్యాణపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న

# జూడాల కొనసాగుతున్న ఆందోళనలు

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** పశ్చిమబెంగాల్ లోని కోలకత్తాలో విధుల్లో ఉన్న పీజీ మెడికల్ విద్యార్థినిపై లైంగిక దాడి చేసి, హత్యకు పాల్పడిన ఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరుతూ జూనియర్ డాక్టర్లు ఆందోళన. శుక్రవారం సైతం కొనసాగింది. నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వేస్టేషన్, తిలక్ గార్డెన్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం జీజీహెచ్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్లు మాట్లాడుతూ అత్యాచార ఘటన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన శిక్షలు రూపొందించాలని, దోషులుగా నిర్ధారించబడిన వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

శనివారం జిల్లావ్యాప్తంగా ప్రవేట్ ఆసుపత్రుల బంద్...

బెంగాల్లో మహిళా వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ శనివారం దేశవ్యాప్తంగా వైద్యసేవలు నిలిపివేయాలని ఐఎంఏ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా జిల్లాలోనూ వైద్యసేవలు నిలిచిపోనున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు, ఆర్మూర్ లో కూడా ఆస్పత్రుల బంద్ పాటించనున్నట్లు ఐఎంఏ ప్రతినిధులు తెలిపారు. ఈ బంద్ కు ప్రజలు సహకరించాలని కోరారు.




# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట- కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

### మహిళలపై అనుచిత వ్యాఖ్యలతో వక్ర బుద్ధి బట్ట బయలు

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య

**అక్షర విజేత ఖమ్మం :-**మహిళా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కేటీఆర్ తీరు ఓ సంస్కార హీనున్ని తలపిస్తోందని జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మండిపడ్డారు. మహిళలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పది ఏండ్లు అధికార మదంతో ఉండిఇవాళఅధికారంలేకపోయేసరికి కేటీఆర్ కు పిచ్చి ఎక్కిన్నట్టు ఉంది అని ఎద్దేవా చేశారు. మహిళల కు ఫ్రీ బస్అవకాశంకల్పిస్తేవారుఆర్థికంగా, సామాజికంగా గౌరవంగా జీవిస్తుంటే ఫ్రీ బస్ లోడ్యాన్సువేయండిఅంటూ అవహేళన చేయడం మహిళల పట్ల కేటీఆర్ కు ఉన్న గౌరవం ఏ పటిదో అర్థం అవుతుందని అన్నారు. ఆడవాళ్ళను కించపరిచే విధంగా బ్రేక్ డాన్సులు చేసుకోండి అనడం మహిళల పట్ల కేటీఆర్ కి ఉన్న చిన్న చూపుకు నిదర్శనం అని అన్నారు. గతపదిసంవత్సరాలుహైదరాబాద్‌లో క్లబ్బులు, పబ్బులు, బ్రేక్డాన్సులు ఎంకరేజ్ చేసిన చరిత్ర మీది అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళల కోసం సంక్షేమ పథకాలనుఅమలుపరుస్తున్నామని. అందులో భాగంగా పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నాం. శ్రమ జీవులు, శ్రామిక మహిళలు ప్రయాణ సమయంలో సమయం వృధా చేయకుండా ఏదో




పనిచేసుకుంటేతప్పేంటిప్రశ్నించారు. బేషరతుగా మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మైనారిటీ, సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,సయ్యద్ గౌస్, బ్లాక్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు బాలగంగాధర్తిలక్,రఘునాథపాలెం మండల అద్యక్షులు భూక్యా బాలాజినాయక్,మందపల్లినాగమణి, ప్రతిభరెడ్డి, వాసిం,మహమూద్, ముజాహిద్దీన్, భూక్యా సురేష్, పుల్లారెడ్డి, హారికారెడ్డి, సుజాత, భవాని, దామా స్వరూప , వేజండ్ల సాయి తదితర నాయకులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# విశ్వ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్త దానం శిబిరం

ట్రస్ట్ చైర్మన్ పాపగంటి శ్రీధర్



**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-**ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కార్డియాటిక్ వెయిటింగ్ హాల్ నందు విశ్వ చారిటబుల్ ట్రస్ట్ వారు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ డిడి కస్తాల సత్యనారాయణ , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దుంపల రవికుమార్ , స్తంబా ద్రి హాస్పిటల్స్ డాక్టర్ గట్టినేని సురేష్ , ఎస్బిఐ మేనేజర్ వివి సాగర్ లు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు . సకాలంలో రక్తం అందక ఎంతో మందితమప్రాణాలనికోల్పోతున్నారని , విశ్వ చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం ఆలోచించి కొంతమంది ప్రాణాలైనా కాపాడాలని ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంచాలాసంతోషకరమైన విషయమని ట్రస్ట్నిర్వాహకులను అభినందించారు . రానున్న రోజుల్లో తమ సహాయ సహకారాలను అందిస్తామని పేర్కొన్నారు . గతంలో ఈ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను చేపట్టామని అలాగే ముందు ముందు మరెందరికో ఉపయోగపడేల కార్యక్రమాలను నిర్వహిస్తామని ట్రస్ట్ చైర్మన్ పాపగంటి శ్రీధర్ అన్నారు . ఈ కార్యక్రమంలో మన్నె సురేష్ , పగిడిపల్లి హరీష్ , మంద సతీష్ , మోదుగు బాబు , దర్శి కమల్ , మురళి ,పాపారావు , కే.బాలరాజు తదితరులు పాల్గొన్నారు .

# 17 లక్షల నిధులు ఏమైనట్లు?

తిమ్మాపురం గ్రామానికి శోకసముద్రం తెచ్చింది ఎవరు?

**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వేదాంతపురం గ్రామపంచాయతీ పరిధిలో తిమ్మాపురం గ్రామానికి శోకం తెప్పించింది ఎవరు?

అనేక ఇబ్బందులతో అన్ని విధాలా సతమతమవుతున్న గ్రామ ప్రజలను ఆదుకునే నాథుడు ఎవరు? గత ప్రభుత్వం 17 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి ఇంటింటికి నల్ల, కరెంటు సప్లై, బోరులాంటివి ఏర్పాట్లకు సన్నద్ధమైన తరుణంలో ఆ గ్రామ ప్రజలకు శోకం మిగిల్చింది ఎవరు? ఎవరో పుణ్యఫలం అంటూ అన్ని వసతులు చేకూర్చే సమయానికి సరైన కాంట్రాక్టర్ దొరకలేదని పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో అందించాల్సిన నీటి సదుపాయాన్ని ఇరిగేషన్ డిపార్ట్మెంట్, పంచాయతీ అధికారులు అందించకపోవడంపై త్రాగడానికి మంచినీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని. ఇ%శీ%త నిర్లక్ష్యం ఎవరివల్ల జరుగుతుందో తెలియక. పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మేము మంచినీటి కోసం.అనేక ఇబ్బందులకు గురవుతున్నాము అంటూ. మీడియా ముందుకు వచ్చి వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నీటి సదుపాయాన్ని కలిగించాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.



# ఉత్తమ సేవకు ఉత్తమ పురస్కారం

కోదాడలో అత్యుత్తమైన సేవలు అందించి

రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాలి

ఉత్తమ సేవ ఉద్యోగులకు సన్మానించిన ఎర్నియేని బాబు

**అక్షర విజేత/కోదాడ:**78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలు చేసిన మున్సిపాలిటీ ఉద్యోగులకు ఉత్తమ సేవ పురస్కారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బుధవారం అందుకున్నారు. అందులో భాగంగానే కోదాడ మున్సిపాలిటీ సిబ్బందిలు జిల్లా కలెక్టర్ చేతుల మీద ఉత్తమ సేవ అవార్డు అందుకున్న వారిని మాజీ సర్పంచ్ ఎర్నియేని బాబు గురువారం అభినందించారు. అనంతరం వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కోదాడ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న సిబ్బంది శానిటరీ ఇన్స్పెక్టర్ పి.యాదగిరి, బిల్ కలెక్టర్లు శివప్రసాద్, రంగాచారి, అనంతలక్ష్మి, స్వీపర్ నాగేశ్వరరావు, ట్రాక్టర్ డ్రైవర్ మహబూబ్ పాషా, విధులను అంకితభావంతో నిర్వహించడం వల్లే అధికారులు వారి సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశారని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా ఉద్యోగులు సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేసి అవార్డులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రావెళ్ళ కృష్ణ రావు, పారా వెంకటేశ్వర్లు, వంటి పులి రమా శ్రీనివాస్, నెమ్మది దేవమని, కాజా మైనుద్దీన్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించండి

ఎమ్మెల్యేను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాళిదాసు వెంకటరత్నం

**అక్షరవిజేత కోదాడ.** కోదాడ పట్టణంలోని 20, 28 వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించాలంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాళిదాసు. వెంకటరత్నం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కోరారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.వార్డులో ఎక్కువగా పేద ప్రజలు నివాసం ఉంటున్నారని ఈ సందర్భంగా ప్రధానమైనటువంటి సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు వార్డులో నిర్మించినటువంటి కమ్యూనిటీ హాల్ కల్యాణ మండపం నిర్మాణం మధ్యలో పనులు ఆగి అసంపూర్తిగా ఉన్నదని సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఒక కోటి 60 లక్షల రూపాయలు మంజూరు చేయవలసిందిగా కోరారు. ఈ నిర్మాణం పూర్తయితేపట్టణంలోని 16 వార్డుల ప్రజలకుఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అదేవిధంగా వార్డులో మెటల్ రోడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాళిదాసు. వెంకటరత్నం సామాన్య ప్రజల అవసరాల కొరకు వారి సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కాళిదాసు. వెంకటరత్నం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సత్యనారాయణ, అన్నపురెడ్డి. శ్రీనివాస్, చల్లా. ఉపేందర్ పులి. నవీన్ మూసి. మట్టయ్య టి. గోపి తదితరులు పాల్గొన్నారు



# హెల్మెట్ పై ఆర్టిసి బస్టాండ్ ఎదుట అగాహన



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సిపీ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు నగరంలోని ఆర్టిసి బస్టాండ్ ఎదుట శుక్రవారం ట్రాఫిక్ ఏసిపి ఆధ్వర్యంలో పోలీసు కళాబృందం, సిబ్బందితో కలిసి హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# ట్రాఫిక్ పై అగాహన



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సిపీ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు నగరంలోని ముబారక్ నగర్ లోని ఆర్.బిఆర్ఆర్ హైస్కూల్ లో ట్రాఫిక్ ఏసిపి ఆధ్వర్యంలో పోలీసు కళాబృందం సిబ్బందితో కలిసి ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని ఎస్.హెచ్.ఓ తెలిపారు.

# సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అక్షర విజేత నల్లబెల్లి**నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన నల్లబెల్లిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు చెక్కుల లబ్ధిదారులు పాల్గొన్నారు,

# సీఎం సహాయనిది చెక్కు పంపిణీ

అక్షర విజేత, మాక్లూర్ : అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్సపొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిది నుంచి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆదేశాలతో మందాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు భాజపా నాయకులు గంగారెడ్డి, కందురి సంజీవ్ లు ఇంటికి వెళ్లి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల మంజూరుకు చొరవ చూపిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



అక్షర విజేత

## చెన్నరావుపేట మండలనాకి 108 అంబులెన్స్ అందని ద్రాక్షేనా!

**అక్షర విజేత చెన్నారావుపేట**రాష్ట్ర మంతటా మండలానికి ఒక అంబులెన్స్ ఏర్పాటు చేసి 19 సంవత్సరాలైన చెన్నారావుపేట మండల కేంద్రానికి ఒక అంబులెన్స్ అయినా కేటాయించలేదు అత్యవసర సమయంలో పక్కా మండలాల నుండి అంబులెన్స్ లో వచ్చేసరికి ప్రాణాలు పోయిన ఘటనలు కూడా ఉన్నాయి మండల కేంద్రం నుండి నర్సంపేట నెక్కొండ మెయిన్ రోడ్డు ఉంటుంది అందువలన నిత్యం వాహనాల రాకపోకలు ఉంటాయి అనుకోకుండా ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ లో వచ్చేసరికి ప్రాణాలు పోతున్నాయి ఇకనైనా 108 యాజమాన్యం చెన్నరావుపేట మండలంనకు అంబులెన్స్ ఏర్పాటు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సొంత మండలం ఇప్పటికైనా జిల్లా మంత్రులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి మండలానికి ప్రత్యేకంగా ఆంబులెన్స్ ని కేటాయించాలని మండల ప్రజలు కోరుతున్నారు

## ఖమ్మం లో ద్విచక్ర వాహనంపై పర్యటించిన మంత్రి తుమ్మల

పలు సమస్యలు తెలుసుకుని సూచనలు జారీ చేసిన మంత్రి.



**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-**ఈరోజు తెలంగాణరాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు త్రీ టౌన్ ప్రాంతంలో నగరంలో ద్విచక్ర వాహనంపై మున్సిపల్ కమిషనర్, నగర మేయర్ తో పర్యటించి పలు సమస్యలు తెలుసుకుని తగు సూచనలు జారీ చేసి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు ..అనంతరం ఖమ్మం మార్కెట్ ఏరియా మరియు ప్రకాష్ నగర్ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.దంసలాపురం ఎగ్జిట్ పాయింట్ దగ్గరికి వెళ్లి ఎగ్జిట్ పనులను పరిశీలించి త్రీ టౌన్ ప్రాంతానికి కలిపే రోడ్డుని డబల్ రోడ్డు ఏర్పాటునీ చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య నగర మేయర్ పూనకొల్లు నీరజ,సాధు రమేష్ రెడ్డి ,కమర్తపు మురళి , తిలక్ ,తల్లాడరమేష్ ఆళ్లఅంజిరెడ్డి, కొప్పెరఉపేందర్, గజ్జలవెంకన్న, వల్లపుఉపేందర్ ,ఖాదర్బాబా,మందడపు బ్రహ్మారెడ్డి,తదితరముఖ్యనాయకులు పాల్గొన్నారు..

## పైప్ లైన లేకేజీ కారణంగా వృద్ధిగా పోతున్న నీరు

**అక్షరవిజేత:- భూర్గంపహాడ్,**భూర్గంపహాడ్ , కుక్కునూరు రోడ్డు ముస్లిం సమాజాల గోడ ప్రక్కన అందర్ గ్రౌడ్ మిషన్ బగీరధ వాటర్ పైప్ లైన లికేగి వల్ల త్రాగు నీరు వృదగా పోతున్నా యి 3 రోజులనుంచీ దీనిని చూసి కూడా చూడనట్టు అధికారులున్నారు .



## బిజేపి ఎదగటానికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయి యే కారణం

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** దేశంలో బిజేపి ఎదగటానికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయి యే కారణమని ఆ పార్టీ రాష్ట్రా కార్యదర్శి పల్లె గంగారెడ్డి అన్నారు. "భారతరత్న" అటల్ బిహారీ వాజ్ పాయి వర్ధంతి సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తరపున అటల్ బిహారీ వాజ్ పాయి మూడుసార్లు భారత ప్రధానమంత్రిగా చేయడం జరిగిందన్నారు. రెండు సీట్ల నుండి 303 సీట్ల వరకు భారతీయ జనతా పార్టీ ఎదగడానికి మూల కారణం అటల్ బీహార్ వాజ్ పాయి వేసినటువంటి బాటలేనన్నారు. అటల్ బిహారీ వాజ్ పాయి, అగ్రదేశాల హేచ్చరికలను బేఖాతర్ చేస్తూ ప్రోఖ్రాన్ అణు పరీక్షలు జరిపి భారత్ ను అణుశక్తి దేశంగా మార్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఐక్యరాజ్యసమితిలో మొట్టమొదటి సారిగా హిందీలో మాట్లాడం జరిగిందన్నారు. సాధారణ కార్యకర్త నుండి ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన గొప్ప నాయకుడని ఆయన అన్నారు. అటల్ బిహారీ వాజ్ పాయి, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పదవులను సైతం తృణప్రాయంగా త్యజించిన త్యాగజీవని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేశారని ఆయన గుర్తుచేశారు. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించారని, సర్వ శిక్ష అభియాన్ ఏర్పాటుచేసి ఉచితంగా చదువు చెప్పాడం జరిగిందన్నారు. టెలికాం రంగంలో



నూతన మార్పులు తీసుకురావడం జరిగిందని, నదుల అనుసంధానం, స్వర్ణ చతుర్భుజి పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత వాజ్ పాయిదేనని అన్నారు. సంస్కరణలను ముందుకు తీసుకెళ్తూ సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. దేశం పురోభివృద్ధి కోసం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం జరిగిందని, ఒక్క ఓటుతో తన ప్రధాన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన గొప్ప త్యాగజీవి అని అన్నారు. కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ ను ఓడించి భారత కీర్తి ప్రతిష్టలను పెంచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోతన్ కార్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, బద్దం కిషన్. నారాయణ యాదవ్, ఇప్పాకాయల కిషోర్, భరత్ భూషణ్, దొంతుల రవి, శిలా శ్రీనివాస్, చందుపట్ల శ్రీనివాస్, పంచారెడ్డి శ్రీధర్, గడ్డం రాజు, సుక్క మధు, హరీష్ రెడ్డి, గంగొని గంగాధర్, రోషన్ బోరా, ఆకుల శ్రీనివాస్, ఎర్రగుంట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పుట్టుకొస్తున్న కొత్త గ్యాంగ్ లు

-ఇండిపెండెన్స్ డే నాడు బైక్ ర్యాలీపై యువకుల దాడి

-దాడి సమయంలో సీసీటీవీలో లభ్యమైన బీఎండబ్ల్యూ కారు నెం. హెచ్ఆర్ 26 బిడి 6488 ఎవరిది..?

-దాడికి పాల్పడిన వారికి ఎంఐఎం, కాంగ్రెస్ నాయకుల మద్దతు

-పీటీ కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్న పోలీసులు







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలో రోజుకొక కొత్త గ్యాంగ్ లు పుట్టుకొస్తున్నాయి. గత కొన్ని నెలల క్రితం గ్యాంగ్ వార్ ల మధ్య జరిగిన దాడుల్లో కొందరు హత్యకు గురైన వియం తెలిసిందే. అయితే గ్యాంగ్ వార్ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా కావడంతో పోలీసులు వారిపై ఉక్కపాదం మోపారు. నగరంలో రాత్రి సమయంలో యువకులు గుమ్మిగూడకుండా పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. ఎక్కడ అల్లర్లు జరిగిన వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. అయితే మళ్లీ నగరంలో గ్యాంగ్ వార్ మొదలయింది. గత రెండ్రోజుల క్రితం స్వాతంత్ర్య దినోత్సవం నాడు పాతకక్షలతో యువకుడిపై ఓ గ్యాంగ్ దాడికి తెగబడింది. నగరంలోని హైమద్ పూర కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవం నాడు కొందరు యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని 2వ టౌన్ పరిధిలోని నసీర్ హోటల్ చౌరస్తాలోని ఎంఐఎం కార్యాలయం ఎదుట బైక్ మీద వెళ్తున్న ఆటోనగర్ కు చెందిన మొహమ్మద్ జునేద్ అనే యువకుడు ర్యాలీగా బయలుదేరిగా అడ్డుకుని కొందరు యువకులు దుర్భాషలాడుతూ కర్రలతో దాడులకు తెగబడ్డారు. దీంతో ఆ యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన మొహమ్మద్ జుమీద్ ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారమే ఆ యువకుడిని రోడ్డుపైనే అడ్డుకుని దాడి చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎంఐఎంకు చెందిన మరికొంత మంది యువకులతో కలిసి దాడి చేసినట్లు బాధితుడు తెలిపారు. యువకుడిపై దాడి చేసిన వారిపై పీడీఎస్ దందా కేసులతో పాటు బైక్ చోరి కేసులు ఉన్నట్లు తెలిసింది. అయితే బాధితుడు 2వ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పొలీసులు మాత్రం సాధారణ పీటీ కేసు నమోదు చేసినట్లు తెలిసింది. దాడి చేసిన వారు ఆటోనగర్ కు చెందిన వారు కాంగ్రెస్ తనయులని తెలిసింది.

## సోంపల్లి గ్రామానికి పొంచి ఉన్న మలేరియా డెంగ్యూ

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మండలంలో విషవజారాలు మలేరియా జరాలు రావటానికి సూచనలు ఉన్నాయని అన్నారు. 2023లో డెంగ్యూ మలేరియా విషవజరాలు ఆ గ్రామాన్ని.సుట్టు ముట్టాయి చాలా ఆందోళనకు గురైన ప్రజలు అయినా మహమ్మారి డెంగ్యూ జ్వరంతో ఇద్దరినీ పొట్టన పెట్టుకున్నది ఈ గ్రామానికి చెందిన పొంద్ లక్ష్మయ్య పండగ నాగేంద్రబాబు కు, ఒక పాప అదే విధంగా మళ్లీ గర్భిణీతో ఉంది అమ్మాయి నిండునెలలు అయినాఆ కుటుంబాలకు ప్రభుత్వం నుండి అధికారుల నుండి ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదు అని అన్నారు.మళ్లీ అదే తరహాలో సోంపల్లి గ్రామానికి వచ్చే పరిస్థితి కనపడుతుందని అధికారులు డాక్టర్లు వెంటనే ఆ గ్రామానికి ఎల్లెట్టుగా ఉండాలని.డెంగ్యూ మలేరియా జరాలకి సంబంధించిన డాక్టర్లు బంజర పి హెచ్ పి లో లేరని. భద్రాచలం ప్రభుత్వం ఆసుపత్రిలో సూపర్నెంట్ కు తప్ప ఏ ఒక్కరు డాక్టర్లు లేరని అన్నారు,మందులు కూడా వైద్యానికి సంబంధించినవి లేవని అందుకు ఆ ప్రాంతం ప్రజలందరూ పాలవంచ ప్రభుత్వం ఆస్పత్రికి గతలో పోయిన పరిస్థితి ప్రజలు బతికారని అన్నారు.మళ్లీ అలాంటి పరిస్థితులు రాకుండాఆ గ్రామాల్లో దోమల మందు బ్లీసింగు రోడ్లు పైనే కాకుండా వారి ఇళ్లల్లో కూడా దోమల మందు కొట్టించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రాయల వెంకటేశ్వర్లు. కార్యదర్శి నిమ్మల అప్పారావు.అరవ వీరబాబు.నస్కూరి అరవిందస్వామి. తదితరులు పాల్గొన్నారు,



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# రెండు లక్షల రుణమాఫీతో రైతు కళ్ళల్లో ఆనందం

**కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ కి ప్రత్యేక ధన్యవాదములు**

**గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నం చిరంజీవి**



**అక్షర విజేత దుగ్గొండి** ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ రైతన్నలకు ఒకేసారి రుణమాఫీ చేయడం దేశంలోని తొలిసారి ఈ రుణమాఫీ ద్వారా 30 లక్షల మందికిపైగా రైతులకు రుణ విముక్తి కలిగింది 30 ఒక వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నం చిరంజీవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఒకవైపు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు మిత్తి కట్టుకుంటూ ఆర్థిక వనరులను సమర్పించుకుంటూ కొత్త సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ధైర్యంతో రైతులకు రుణమాఫీ చేయడం అద్భుతం ఎలక్షన్ల ముందు రైతు డిక్లరేషన్ ద్వారా వరంగల్ సభలో రాహుల్ గాంధీ హామీ ఇవ్వడంతో పాటు మాట తప్పకుండా రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది కాంగ్రెస్ అంటేనే నమ్మకం నమ్మకం ఉంటేనే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు రానున్న రోజుల్లో రైతులు ప్రజలు యువత కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ప్రభుత్వం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు పొందాలని అన్నారు,

# క్యాన్సర్ పై అవగాహన అవసరం

**-నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రపంచ వ్యాప్తంగా ప్రమాదకరమైన వ్యాది క్యాన్సర్ వ్యాధి అని, దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ మాధవ్ నగర్ లోని ఇందుర్ క్యాన్సర్ ఆసుపత్రి నందు బ్రిడ్జ్ గ్యాప్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత మెగా క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని ఆయన చిన్నబాబు సుంకాల తో కలిసి ప్రారంభించారు. పురుషుల్లో ప్రోస్ట్రేట్ క్యాన్సర్, మహిళల్లో రొమ్ము, నానేంద్రియాల క్యాన్సర్ ఎక్కువగా సోకుతుందని ?వ్యాధి, ముదిరే వరకు తెలుసుకోకపోవడం వల్ల ప్రాణాలకు ముప్పు వస్తుందన్నారు. అందుకే ఇలాంటి శిబిరాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించటంతో పాటుగా ప్రత్యేక పరీక్షలు నిర్వహించినట్లయితే వ్యాధి నిర్ధారణ అవుతుందన్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు దాటిన స్త్రీ పురుషులు క్యాన్సర్ కు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని, దీని మూలంగా ప్రాథమిక సమయంలోనే గుర్తించి వైద్యం చేయటానికి అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ సహకారంతో క్రమం తప్పకుండా తాము ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్టుగా ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీనిఅత్తిలి మాట్లాడుతూ ఇందూరు క్యాన్సర్ ఆస్పత్రి నందు క్యాన్సర్ కు సంబంధించి అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, వైద్య పరీక్షలు నిర్ధారణ చికిత్స ఇతర ప్రాంతాలకు వెళ్లకుండానే ఇక్కడ మెరుగైన వైద్యం లభిస్తోందన్నారు. డాక్టర్ బుద్ధా శ్రీనివాస్, డాక్టర్ కిరణ్, డాక్టర్ సూరి తదితరుల నేతృత్వంలో క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యేను తెలంగాణ ఆల్ పెన్షనర్స్ సన్మానించింది. దాదాపుగా వందమందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఈవిల్ నారాయణ, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ నిజామాబాద్ అధ్యక్షులు శిర్ప హనుమాన్లు, కార్యదర్శి ప్రసాద్ రావు, నాయకులు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్ లో నీటి సమస్య పరిష్కరించాలి

**ఎడ్యుకేషన్ హబ్ నీ పట్టించుకోని ప్రభుత్వ అధికారులు**

**యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి**



**అక్షర విజేత గజ్వేల్:**బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్ లోని పోస్ట్ మెట్రిక్ , ప్రీ మెట్రిక్ హాస్టల్స్ నీ సందర్శించిన యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం రవి మాట్లాడుతూ పాఠశాల మరియు హాస్టల్స్ కు ప్రధానంగా నీటి సమస్య ఉందన్నారు.ఈ హబ్ లో నీరు లేకపోవడంతో పాఠశాలలోనీ మూత్రశయాలు మూసి వేయడం జరిగింది.మరియు పిల్లలు భోజన సమయంలో తమ ప్లేట్లు కడగడానికి కూడా నీరు లేని పరిస్థితి ఉందన్నారు.దీని కారణంగా విద్యార్థులు తమ వెంట నీళ్ల బాటిల్స్ తీసుకువెల్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.హాస్టల్ విద్యార్థులు త్రాగునీటికైనా మరుగుదొడ్లకైన మూత్రశాల ఇలా ప్రతి చిన్న విషయాన్ని కూడా పాఠశాలను వదిలి హాస్టల్ కు వచ్చి తమ నీటి అవసరాలని హెూస్టల్లో నే వినియోగించుకుంటున్నారు.హాస్టల్లో కూడా నీటి సౌకర్యం లేక బయట నుంచి నీటిని కొనుక్కొని మరీ వంట చేస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నారు.ఇలాంటి పరిస్థితిలో కూడా ఈ హాస్టల్లో ఏ ఒక్క అధికారి కూడా పర్యవేక్షణలో లేకుండా పోయిందన్నారు.నీటి సమస్య వల్ల అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు ఈ సమస్య తెలుసుకొని టిసి తీసుకొని వెళ్లిపోతున్నటువంటి పరిస్థితులు ఎదురవుతున్నాయి, పొద్దున లేస్తే నీటితో ప్రారంభమవుతుంది ప్రతి ఒక్కరి జీవితం, అలాంటిధి ఈ బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్లో నీరు లేకపోవడం దురదృష్టకరమన్నారు, మిషన్ భగీరథ నీరు మాత్రమే ఈ హాస్టల్ కి వాడుకలో ఉంటుంది, అధి కూడా రెండు మూడు రోజులకు ఒకసారి ఇంత పెద్ద హాస్టల్స్ కి ఒక్క బోరుబావి కూడా లేదు, ఇలా మిషిన్ భగీరథ నీరు సరఫరా చేయాలనుకున్నప్పుడు, హబ్ లో పెద్ద ట్యాంకు నిర్మించి, నీటి సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. హబ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఈ సమస్య వెంటాడుతూనే ఉంది. అయినప్పటికీ ప్రభుత్వ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమని తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం చేయాలి లేని పక్షంలో అధికారులు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి వెళుతొలగలని హెచ్చరించారు. ఈ నీటి సమస్య పరిష్కారం చేయని లేనియెడల విద్యార్థులతో రోడ్డుమీదికి వచ్చి ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తాటికొండ రవి హెచ్చరించారు. ఆయనతోపాటు యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్, నాయకులు నరేష్, స్వామి తదితర పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు..



అక్షర విజేత, పెద్ద శంకరంపేట:
శ్రావణ శుక్రవారం సందర్భంగా శంకరంపేట మండల వ్యాప్తంగా అతి పవిత్రంగా భావించే వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. పలు దేవాలయాల్లో శ్రావణ శోభ కొట్టొచ్చినట్టు కనిపించింది. పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో వేద పండితులు మహేష్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక వ్రతాలు, కుంకుమార్చనలు ఆచరించి అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సౌభాగ్యాన్ని ప్రసాదించు. తల్లి లక్ష్మీ దేవి అంటూ అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు దాదిగారు గంగాధర్, ప్రధానోపాధ్యాయులు వీరప్ప, క్రాంతి లాల్, పల్లెబోయిన పున్నయ్య సీతారామ రావు దేశ్పాండే, జైహింద్ రెడ్డి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాము కాటుతో మహిళ మృతి.



**అక్షర విజేత బోనకల్ :** పాము కాటుతో మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన గొర్రె ముచ్చు ఆరోగ్యం (35) మండల కేంద్రంలోని పాత ఇనుప కొట్టు లో రోజువారి కూలి పనిచేస్తూ ఉంటుంది.గురువారం రోజున పనిచేస్తున్న సమయంలో వెనక నుండి వచ్చిన రక్తపింజర పాము కాటు వేయడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. హుటాహుటిన చికిత్స నిమిత్తం ఖమ్మం పట్టణంలోని శ్రీరక్ష హాస్పిటలు కు తీసుకువెళ్లిగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి భర్త ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆరోగ్యం మృతితో గ్రామంలో విషాదఛాయలనుకున్నాయి.

# ఎమ్మెల్సీ కోదండరాంకు శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:**గవర్నర్ కోటాలో నూతనంగా ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..ఇందులో భాగంగా శుక్రవారం కోదండ రాముని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి,సన్మానించారు..

# ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ )చెక్కు అందజేత

**అక్షర విజేత ముదిగొండ :**-మధిర ఎమ్మెల్యే , తెలంగాణ



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులుపంపిణీచేశారు . ముదిగొండ మండలం వల్లాపురం గ్రామానికి చెందిన లంజపల్లి పిచ్చయ్య అనారోగ్య సమస్యలతో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా 20వేల రూపాయలు మంజూరు కాగా అట్టి మంజూరైన చెక్కును వల్లాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు. .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాలి చిన్న నరసింహారావు, మల్లికార్జున స్వామి వారి దేవాలయ చైర్మన్ గాలి గోపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లమోతు రమణ, దేశగాని సురేష్, తన్నీరు వెంకటేశ్వర్లు, ఎడ్లపల్లి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

## మహిళలను హేళనగా మాట్లాడిన కేటీఆర్ మాటలను ఖండిస్తున్నాం

జగదీశ్వర్ గౌడ్.

అక్షర విజేత : శేరిలింగంపల్లితెలంగాణ మహిళల పట్ల ఇంత అవమానకరంగా మాట్లాడి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ వైఖరిని నిరసిస్తూ మియాపూర్ మైత్రి నగర్




కమ్మన్ వద్ద నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళలతో కలిసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్ ప్రయాణంతో ప్రజలలో వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేక తెలంగాణ మహిళ సమాజ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారు,కేటీఆర్ ఒక ప్రధానమైన ప్రతిపక్ష పార్టీలో ఉండి,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలు,కార్యక్రమాలకు తనవంతుగా సలహాలు సూచనలు చేస్తూ,తెలంగాణ ప్రాంత ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఉండాలి కానీ తెలంగాణ సమాజం సిగ్గుపడేలా మాట్లాడం అనేది కేటీఆర్ యొక్క అనాలోచిత విధానానికి,అహంకారానికి నిదర్శనం అని అన్నారు.ఇక ముందు ఇలాంటి ధోరణిలో మాట్లాడకుండా ఉండాలని,కేటీఆర్ తెలంగాణ ప్రాంత మొత్తం ఆడపడుచులతో పాటు తన ఇంటి ఆడపడుచులను కూడా అవమానపరిచిన విధంగా మాట్లడడం చాలా బాధకరమని అని పోర్కొన్నరు.ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కేటీఆరపై చర్యలు తీసుకోవాలని ఆయన మహిళా లోకానికి క్షమాపణ ఇవ్వాలని జగదీశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,నాయకులు, మహిళలు,యువకులు,యూత్ కాంగ్రెస్ ఎన్.ఎస్.యు.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అలైన్ మెంట్ మార్పు కోరుతూ ఎంపీ రఘురాం రెడ్డికి వినతి

ప్రజాహితం/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:

కొత్తగా మంజూరైన డోర్నకల్-మిర్యాలగూడ రైల్వే లేన్ అలైన్ మెంట్ మార్పునకు కృషి చేయాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డికి ఆయా మండలాల రైతుల తరఫున ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాల్లో ఈ రైల్వే లేన్ రానుందని.. విలువైన వ్యవసాయ భూములకు నష్టం వాటిల్లుతోందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా అలైన్ మెంట్ మార్చాలని కోరారు. సమస్యను పూర్తిగా విన్న ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. తప్పకుండా రైల్వే జీఎం, కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అభయమిచ్చారు.ఈ కార్యక్రమం లో తిరుమలాయపాలెం కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీను, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, సాదిక్, పోట్ల యోగేందర్, ఉప్పల్ రావు, పుచ్చకాయల సుధాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ఉరి తీయాలి

భద్రాద్రి కొత్తగూడెం

లికలకత్తాలోని ఓ వైద్య కళాశాలలో పి.జీ.వైద్య విద్య చదువుతూ నైట్ డ్యూటి చేస్తున్న విద్యార్థిని పై దుండగులు అత్యంత హేయంగా రేప్ చేసి,హత్య చేసిన వాటిని బహిరంగంగా ఉరి తీయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసిన మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు.జోగారావు.ఎన్ని చట్టాలు వచ్చినా? ఎన్ని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి,అవగాహన కల్పించినా? ఇంకా మహిళలపై జరుగుతున్న ఈ అహంకృత,వికృత చేష్టలు నవ్య సమాజం సిగ్గు పడే పరిస్థితులు వచ్చాయని అన్నారు.దేవుడుగా కొలిచే డాక్టర్ల కు రక్షణ లేకుండా,ఈ పరిస్తితి ఉంటే, సామాన్య మహిళాలకు రక్షణ ఎలా ఉంటుందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినారు. దోషులను వెంటనే ఉరి శిక్ష విధించాలని కేంద్రాన్ని డిమాండ్ చేసినారు.

# ఎస్సీ వర్గీకరణ వద్దు ఐక్యతే ముద్దు

చింతలపూడి వర్గీకరణ వ్యతిరేక ఐక్యవేదిక.

అక్షర విజేత: చింతలపూడి. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు ఈరోజు చింతలపూడి పాత బస్టాండ్ లో మాలల జేఏసీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించడమైనది.. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమన్నారు.. సుప్రీంకోర్టు తీర్పు దళితులను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. కేంద్ర వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ అనుకూల ప్రకటనలను ఖండించాయి.. దళితులు ఐక్యంగా లేకపోవడం వల్లనే వివిధ పార్టీలు వర్గీకరణ చేస్తామని మాటలు ఇస్తున్నాయన్నారు.. వర్గీకరణ కు రాజకీయ కారణాలే తప్ప సామాజిక కారణాలు లేవన్నారు.. వర్గీకరణను ఏజెండా గా తీసుకున్న పార్టీలకు మాలల సత్తా చూపిస్తామని సవాలు విసిరారు..పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేయకుండా వర్గీకరణ చేసే అధికారం సుప్రీమ్ కోర్టుకు గానీ , రాష్ట్రాలకు లేదని ఇది పార్లమెంటులో పెడితే ఆమోదం పొందలేదని తెలిసే దొడ్డి దారిన సుప్రీమ్ కోర్ట్ ద్వారా ఈ తీర్పు కేంద్ర ప్రభుత్వ పెద్దలే ఈ తీర్పు చెప్పించారని అర్థమౌతుందని , తక్షణం ఈ తీర్పు ను



రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ప్రతి ఒక్కరూ సిద్ధపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లంకపల్లి భాను , పిట్టా వేణు , కాకర్ల .సత్యానారాయణ, కలుకుర్తి నాగేశ్వరరావు , సరిపల్లి వెంకటేశ్వరరావు , తొర్లపాటి బాబు , గొందిరాజు , రాజా రత్నం , బేతు మహా లక్ష్మడు ,నత్తా రవి ,జూపూడి వసంతరావు , కంచర్ల.బుచ్చిబాబు ,బూసి ముత్తేశ్వరరావు , , మారుముడి రవి , మారుముడి కుమారి , మద్దా ఆనంద్, అందుగుల పవన్ మొ. పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

– బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్ :ఏకకాలంలో రూ.40వేల కోట్ల రుణమాఫీ చేస్తామని దేవుళ్ళపై ప్రమాణం చేసిన సీఎం రేవంత్ రెడ్డి మూడు విడుదలగా రుణమాఫీ చేసి, తీరా సగానికి సగం రైతులకు కోత పెట్టడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ కింద రూ.31 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి మిగతా డబ్బులకు కోతపెట్టారని దీంతో రుణమాఫీ కానీ రైతులు ఎంతో దిగులు చెందుతున్నారని,రుణమాఫీలో కొర్రీలు పెట్టడం కారణంగా లక్షలాదిమంది రైతులకు రుణమాఫీ వర్తించ లేకుండా పోయిందని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు.రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ చెప్పుతున్నదొకటి చేస్తున్నది మరోకటని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.నేటికీ కూడా రైతు భరోసా వేయకుండా ప్రభుత్వం రూ.7500 కోట్లను రుణమాఫీకి మళ్లించి రైతులకు పెట్టుబడి సాయం డబ్బులు ఇవ్వకుండా తీరని అన్యాయం చేసిందన్నారు.రెండు లక్షల వరకు రుణమాఫీ అయిపోయింది అందరికీ చేశామని,సీఎం గొప్పలు చెప్పుకోవడం పట్ల రైతులే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.అనేక కారణాలతో రుణమాఫీ వర్తించకుండా లక్షలాదిమంది రైతులకు అన్యాయం చేసిందని అందుకు తక్షణమే



వారందరికీ రుణమాఫీ చేసి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.మూడు విడుదలగా రాష్ట్రంలోని రైతాంగానికి రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం రుణమాఫీ కానీ రైతులకు ఏమి సమాధానం చెప్పబోతుందని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులను తామే పూర్తి చేశామని గొప్పలు చెప్పుకోవడంలో తప్ప ఈ ప్రభుత్వం ప్రజలకు రైతాంగానికి కొత్తగా చేసిందేమి లేదన్నారు.మాజీ మంత్రి హరీష్ రావు పై మాట్లాడే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు.బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిన తర్వాత హరీష్ రావు పై మాట్లాడాలి కానీ అనేక మంది రైతులకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు.ఈ సమావేశంలో మాజీ ఆత్మ కమిటీ సభ్యుడు సంతోష్ రెడ్డి,నాయకులు లక్ష్మారెడ్డి, మహేష్,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యాలు లేక మండల ప్రజలు ఇబ్బందులు

గోపాల్ దిన్నె ప్రజలు గత నాలుగు సంవత్సరాల నుండి బస్సులు చూసిన పాపన పోలే

గోవర్ధనగిరి ప్రధానమైన రోడ్డుపై మండల ప్రజలు, వివిధ గ్రామాల ప్రజలు ధర్నాను జయప్రదం చేయండి

ముంత మల్లయ్య యాదవ్

అక్షర విజేత వీపనగండ్ల: వీపనగండ్ల మండల కేంద్రానికి గత నాలుగు సంవత్సరాల నుండి సరైన బస్సు సౌకర్యాలు లేక మండల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. అదేవిధంగా గోపాల్ దీన్నే గ్రామానికి కూడా బస్సులు వెళ్లక ఇతర గ్రామాలకు ప్రయాణించాలి అంటే నాలుగు కిలోమీటర్లు కాలినడకతో గోవర్ధనగిరికి చేరుకొని ఇతర గ్రామాలకు ప్రయాణం చేసే పరిస్థితి గోపాల్ దీన్నే ప్రజలకు నెలకొన్నది. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని గ్రామ పెద్దలు ముంత మల్లయ్య యాదవ్ పార్టీలకు అతీతంగా గోవర్ధనగిరి ప్రధానమైన రోడ్డుపై నేడు ధర్నా చేపట్టాలని వివిధ గ్రామాల ప్రజలకు,నాయకులకు పిలుపునిచ్చారు.ఈ ధర్నాతో కనీసం అధికారులకు కనువింపన్న కావాలి అని ఆయన విమర్శిస్తున్నారు. మండల కేంద్రానికి బస్సు



సౌకర్యం లేక ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేటువంటి ప్రజలు అనేకమైన ఇబ్బందులు పడుతూ కాలినడకతో వస్తూ వెళ్లే పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సాయంకాలం సమయంలో తూముకుంట,గోపాల్ దీన్నేకు కాలినడకతో వెళ్లే పరిస్థితి చూసి కూడా ఎవరు పట్టించుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. కాబట్టి గోవర్ధనగిరి ప్రధాన రోడ్డుపై ధర్నాలు జయప్రదం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## వ్యవసాయ కూలీలకు దుస్తులు పంపిణీ

కోదాడ :-

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త లకూవరపు వర ప్రసాద్ తన సతీమణి స్వర్గీయ రత్నమాల ఆరవ మాసికం సందర్భంగా అమ్మా, నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రానికి చెందిన వ్యవసాయ కూలీలకు లకూమారపు వరప్రసాద్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పన్నెండు మాసాలు ప్రతి మాసం సతీమణి రత్నమాల పేరుమీద పేదలకు సహాయ సహకారాన్ని అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆయన తెలిపారు.

రానున్న రోజుల్లో అమ్మానాన్న ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లకుమారపు స్వర్గీయ రత్నమాల కుమారుడు నాగరాజు దంపతులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# పరిధి ధాటి ఆపరేషన్స్ చేయడం చట్ట విరుద్ధం.

కొత్తూరులో శ్రీ శ్రీనివాస క్లినిక్ సీజ్ చేసిన జిల్లా వైద్యాధికారి.

డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ.డాక్టర్ వి.విజయలక్ష్మి వెల్లడి.

**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:** గ్రామీణ వైద్యులు మీ పరిధి దాటి ఆపరేషన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి వెంకటేశ్వరరావు.కొత్తూరు మండలం శ్రీ శ్రీనివాస క్లినిక్ పెట్టుకున్న,ఆయుర్వేదిక్ డాక్టర్ వి.రంజిత్,రెండు రోజుల క్రితం గిరిజన మైనర్ బాలికకు అబార్షన్ చేసిన కేసు విషయంలో రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు మరియు షాద్నగర్ డిప్యూటీ డిమ్.అండ్.హెచ్.ఓ డాక్టర్ వి విజయలక్ష్మి మరియు జిల్లా టీమ్ మెంబర్స్ కలిసి శుక్రవారం మధ్యాహ్నం శ్రీ శ్రీనివాస క్లినిక్ ను సీజ్ చేయడం జరిగింది. డాక్టర్ వి రంజిత్ కు,గత రెండు నెలల క్రితం డివిజన్ అధికారి డాక్టర్ విజయలక్ష్మి మీరు ఏదైతే హెూమియోపతి డాక్టర్ చదువుకున్నారో,అదే ప్రాక్టీస్ చేయాలి అని చెప్పేసి నోటీసు ఇవ్వడం జరిగింది. మీ యొక్క పరిధి దాటి ప్రాక్టీస్ చేయకూడదని నోటీసులో పేర్కొనడం జరిగింది.అయినా కూడా అతని యొక్క పరిధి దాటి,గిరిజన మైనర్ బాలికకు అబార్షన్ చేయడం పట్ల ఖండిస్తూ,జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు శ్రీ శ్రీనివాస క్లినిక్ ను సీజ్ చేయడం జరిగింది. డివిజన్లోని అన్ని మండలాల్లో ఆర్ఎంపి వైద్యులు మరియు పిఎంపి వైద్యులు ఇతర ఏ హాస్పటల్ వైద్యాధికారైనా కూడా ఇల్లీగల్ ప్రాక్టీస్ చేసినట్లయితే,వారి పై తగు కఠిన చర్యలు తీసుకుని,వారిపై



క్రిమినల్ కేసులు బుక్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇంతకుముందే రంజిత్ పై పోలీసులు ఎఫ్ ఐ ఆర్ కేసు నమోదు చేసి,అతనిని అరెస్టు చేయడం జరిగిందని,ఇంతకుముందే మాకు తెలిసిందని జిల్లా వైద్యాధికారి తెలియజేశారు.గతంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని టీములుగా ఏర్పాటు చేసి, ప్రైవేటు ఆసుపత్రులను ఇన్స్పెక్షన్ చేయించడం జరిగిందని,అలాగే ఇప్పుడు కూడా వైద్య సిబ్బందిని టీములు గా ఏర్పాటు చేసి, అన్ని ప్రైవేట్ ఆస్పత్రులను,ఆర్ఎంపీ, పి ఎం పి క్లినిక్లను మరియు ప్రథమ చికిత్స కేంద్రాలను ఇన్స్పెక్షన్ చేస్తానని జిల్లా వైద్యాధికారి తెలియపరిచారు.ఇందులో జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతి రావు,జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ కె శ్రీనివాసులు,కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హరికిషన్,హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, సిహెచ్ఓ నాగేష్ , శ్రీకాంత్ , నవాజ్ మరియు ఆశలు పాల్గొన్నారు...

# ప్రజలకు జవాబు దారి పాలన అందించాలి

శాసనసభ్యురాలు యనమల దివ్య.

**అక్షర విజేత కోటనందూరు.** ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే యనమల దివ్య ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే దాదాపు 15 కోట్ల రూపాయల నిధుల వద్ద పారించిన ఆ నిధులతో ప్రజా అవసరాలను గుర్తించి పారదర్శకత్వంతో పనులు చేపట్టాలని ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ప్రజలకు జవాబు దారి పాలన అందించాల్సిన ఆవశ్యకతను గుర్తించిన ఎమ్మెల్యే యనమల దివ్య ఇవాళ తుని సాయి వేదిక ఫంక్షన్ హాల్ లో విద్యా కమిటీ చైర్మన్లు వైస్ చైర్మన్ మరియు ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. సభాధ్యక్షురాలు యనమల దివ్య తొలత పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లను ఉద్దేశించి ప్రసంగించిన ఎమ్మెల్యే యనమల దివ్య విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యా కమిటీ రథసారదులు పాఠశాలలకు సమకూర్చ వలసిన మౌలిక సదుపాయాలు పై దృష్టి సారించాలని ఆయా పనులకు సంబంధించి ప్రతిపాదనలను సిద్ధం చేస్తే నిధులు విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు అదే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లను ఉద్దేశించి ప్రసంగించిన యనమల దివ్య ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు ఉపాధి కల్పించడంతోపాటు పేదరిక నిర్మూలన జరుగుతుందన్నారు. అందుచేతనే ఎన్ఆర్జిఎస్ పథకం కింద నిధులు మంజూరు చేయించే బాధ్యత తాను తీసుకుంటున్నానని క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఎలాంటి అవకతలకు పాల్పడకుండా పారదర్శంగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు.




ప్రతి పనిలోనూ ప్రజలకు జవాబుదారితనం ఉండేలా వ్యవహరించాలని సూచించారు. అభివృద్ధి పనులు అలసత్వం చూపితే ఉపేక్షించేది లేదని హెచ్చరించిన ఆమె ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు జరగాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు మాట్లాడుతూ ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా ఎమ్మెల్యే యనమల దివ్య మంచి విజన్తో ముందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, చింతంనీడి అబ్బాయి,ఇనుగంటి సత్యనారాయణ,చోడిశెట్టి గణేష్,గాడి రాజబాబు, ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము,కుసుమంచి శోభారాణి, చొక్కా అప్పారావు,కోడా వెంకటరమణ, వెలుగుల గోపాలకృష్ణ,కరపా అప్పారావు,కొయ్యా శ్రీను,పూడి సత్యవేణి,పెంటకోట భాస్కర్ సత్యనారాయణ,కొయ్యా కేశవ్, అంకంరెడ్డి రమేష్,మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ, అంకంరెడ్డి నానబ్బాయి, దంతులూరి చిరంజీవి రాజు, బెండపూడి నాయుడు, చొక్కా కాశీ,పెదపాత్రుని శ్రీనివాస్, అద్దేపల్లి బాలాజీ, కాదంబరి రామకృష్ణ,మణిమల నాగేశ్వర్రావు,దంతులూరి శ్రీనివాసరాజు,పరవాడ తాతబాబు, సాపిరెడ్డి రాంబాబు , పెనుగొండ కామరాజు,జనసేన శివ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన మైనర్ బాలిక అబార్షన్ కేసులో వైద్యశాఖ సీరియస్

ఎమ్మెల్యే మాస్ వార్నింగ్ ఎఫెక్ట్..

కొత్తూరులో శ్రీ శ్రీనివాస క్లినిక్ సీజ్

**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రంలో ఉన్న శ్రీ శ్రీనివాస క్లినిక్ ను శుక్రవారం మధ్యాహ్నం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేశారు. 13 ఏళ్ల గిరిజన మైనర్ బాలిక గర్భం దాల్చిన ఘటనలో అబార్షన్ చేసిన క్లినిక్ వైద్యుడు డాక్టర్ రంజిత్ వ్యవహారంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ క్లినిక్ ను సీజ్ చేశారు. కాసేపటి క్రితం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం ఈ ఘటనపై స్పందించారు. సభ్య సమాజానికి తలవంపులు తెచ్చే విధంగా ఉన్న మైనర్ బాలిక అబార్షన్ సంఘటనపై రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన విషయం విధితమే.అయితే గత మూడు రోజులుగా మీడియాలో ఈ ఘటనపై తీవ్ర ధూమారం రేగుతుంది.వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆలస్యంగా స్పందించినప్పటికి చర్యల నిమిత్తం సీజ్ చేసినట్టు తెలిపారు.అదేవిధంగా ఆయుర్వేదిక్ డాక్టర్ గా అనుమతి తీసుకున్న




రంజిత్ అలోపతి వైద్యం చేయడం శ్రీ లక్ష్మీ మెడికల్ హాల్ పేరిట లోపల శ్రీ శ్రీనివాస క్లినిక్ ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధంగా ఉంది.మరి ఇన్ని రోజులు అధికారులు అతనిపై ఎందుకు చర్యలు తీసుకోలేదో వారికే తెలియాలి.స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశాక అధికారులు క్లినిక్ ను సీజ్ చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు...

# అక్షర విజేత కథనానికి స్పందించిన అధికారులు




**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి**
తొర్రూరు లోని శ్రీనివాస,వీరభద్ర వైన్సో కల్తీ మద్యం జరుగుతుందని బుధవారం అక్షర విజేత దినపత్రికలో ప్రచురించిన కథనానికి ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించారు. గురువారం రోజున వైన్స్ లో ఉన్న బాటిల్ శాంపిల్స్ తీసి ల్యాబ్ కు పంపినట్లు ఎక్సైజ్ ఎస్సై తిరుపతి తెలిపారు. పత్రికలో ప్రచురిస్తే తప్ప అధికారుల అలజడి మొదలైతలేదు. కండ్ల ముందే వందల కొద్ది బెల్ట్ షాపులు నడుస్తున్న కంప్లైంట్ చేస్తేనే పట్టించుకుంటామని అధికారులు చెప్పడం గమనార్హం. ఏదేమైనప్పటికీ వైన్ షాప్ లలో మద్యం ను బీరు కోటర్ సీసాలపై 20 నుంచి 30 రూపాయలు అత్యధికంగా వసూలు చేస్తూ లాభర్జన ధ్యేయంగా వైన్ షాప్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు.
శాంపిల్స్ సేకరించారు సరే...బెల్ట్ షాపుల పై నిఘ ఏది వైన్ షాపులో తూతూ మంత్రంగా ఎక్సైజ్ అధికారులు శాంపిల్స్ సేకరించి బెల్ట్ షాపుల నిర్వాహన పై దాడి చేయకుండా కాలయాపన చేస్తున్నారు.మండలంలో గ్రామాలకు పది చొప్పున బెల్ట్ షాపులు నిర్వాహణ కొనసాగుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకుండా వైన్ షాప్ నిర్వాహకులకు మద్దతు పలుకుతున్నారు. ఒక్కోసారి వైన్ షాప్ నిర్వాహన బెల్ట్ షాపులపై దాడులు చేసి మధ్య సీసాలను పట్టుకు పోతున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం గమనార్హం.ఈ విధంగా గత కొంతకాలంగా బెల్ట్ షాప్ నిర్వాహకులను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రతి సీసపై 20 రూపాలు అధికంగా వసూలు చేస్తూ మద్యం ప్రియులపై అధిక భారం మోపుతున్నారు.ఏదేమైనప్పటికీ సంబంధిత అధికారులు స్పందించి ఇప్పటికైనా బెల్ట్ షాపుల నిర్వహణ పై చర్యలు తీసుకొని వైన్ షాపును సీజ్ చేయాలని పలువురు కోరుతున్నారు.

# హెల్మెట్ పై ఆర్టిసి బస్టాండ్ ఎదుట అగాహన

**నిజామాబాద్ :** సిపీ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు నగరంలోని ఆర్టిసి బస్టాండ్ ఎదుట శుక్రవారం ట్రాఫిక్ ఏసిపి ఆధ్వర్యంలో పోలీసు కళాబృందం, సిబ్బందితో కలిసి హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# ట్రాఫిక్ పై అగాహన

**నిజామాబాద్ :** సిపీ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు నగరంలోని ముబారక్ నగర్ లోని ఆర్.బిఆర్ఆర్ హైస్కూల్ లో ట్రాఫిక్ ఏసిపి ఆధ్వర్యంలో పోలీసు కళాబృందం సిబ్బందితో కలిసి ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని ఎస్.హెచ్.ఓ తెలిపారు.

# సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**నల్లబెల్లి** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన నల్లబెల్లిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు చెక్కుల లబ్ధిదారులు పాల్గొన్నారు,

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethateluguDaily@gmail.com